మండల సిపిఐ కార్యదర్శిగా ధనాసి వెంకటరమణ

- సిపిఐ జిల్లా కార్యదర్శి పి మురళి ప్రకటన

విశాలాంధ్ర - ఎర్రవారిపాలెం: ఎర్రవారిపాలెం మండలం భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ముఖ్యుల సమావేశం వెంకటరమణ ఆధ్వర్యంలోనిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా సిపిఐ తిరుపతి జిల్లా కార్యదర్శి పి. మురళి హాజరయ్యారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలకు వ్యతిరేకంగా మోడీ హటావో దేశ్కో బచావో అనే నినాదంతో ఏప్రిల్ 14 నుండి 30వ తేదీ వరకు సిపిఐ సిపిఎం పార్టీలు పాదయాత్రల ద్వారా ప్రచార సమరభేరి జరుపుతున్నాయని తెలియజేశారు. కేంద్రంలో మోడీ నాయకత్వంలో ఉన్న ప్రభుత్వం కార్పొరేట్ శతకోటి సోదరులకు కొమ్ముగాస్తు దేశ సంపదను వారికి దోచిపెడుతున్నారని దేశభక్తి భవిష్యత్తును దేశ ప్రజలను అంధకారంలోకి నడుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మోడీ ఎన్నికల్లో చెప్పిన వాగ్దానాలు ఏ ఒక్కటి కూడా ఇంతవరకు అమలు జరపలేదని, మన రాష్ట్రానికి ఇస్తానన్న ప్రత్యేక హోదా కూడా ఇంతవరకుఇవ్వకుండా, విశాఖపట్నంలోని ఉక్కు పరిశ్రమను కూడా ప్రైవేటీకరణ చేస్తూ ప్రజల మనోభావాలను దెబ్బతీసేలా బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందని అన్నారు. ధనవాసి వెంకటరమణ ను సిపిఐ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని పి మురళి తెలియజేశారు.

జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర - తిరుపతి: ఎర్రావారిపాలెం మండలం వి.ఆర్.అగ్రహారంలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి గురువారం విశేష స్పందన లభించింది. చంద్రగిరి వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీ రును తెలుసుకొన్నారు. ప్రజా మద్దతు పుస్తకంలో వారి అభిప్రాయాలను నమోదు చేశారు. అనంతరం రసీదు ను ప్రజలకు అందజేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. "మా నమ్మకం నువ్వే జగనన్న" స్టిక్కర్లను ఇంటింట అతికించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ శివలక్ష్మీ, రాయవరం నిరంజన్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ రమణా రెడ్డి, పార్టీ శ్రేణులు నిరంజన్ రెడ్డి, మండల కన్వీనర్ నాగార్జున రెడ్డి.. తదితరులు పాల్గొన్నారు.

జగనన్నే మా భవిష్యత్తు

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం రామానుజపల్లి పంచాయితీలో 'జగనన్నే మా భవిష్యత్' కార్యక్రమానికి గురువారం విశేష స్పందన లభించింది. రామానుజపల్లి సర్పంచ్ పొట్టేలు లీలారాణి రవికుమార్ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పనితీరును తెలుసుకొన్నారు. ప్రజా మద్దతు పుస్తకంలో వారి అభిప్రాయాలను నమోదు చేశారు.అనంతరం రసీదు ను ప్రజలకు అందజేశారు. వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మద్దతు ఇవ్వాలని కోరారు. "మా నమ్మకం నువ్వే జగనన్న" స్టిక్కర్లను ఇంటింట అతికించారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శేఖర్ రెడ్డి, కన్వీనర్ మునిరెడ్డి, వలంటీర్లు,పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

"అయ్యా" ఫించన్ తొలగించారు..!

"అన్నా" ఉద్యోగం లేక ఆటో నడుపుతున్నా..!

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, ఉమ్మడి మంగళం పంచాయితీలో "మీ ఇంటి వద్దకు మీ పులివర్తి నాని" కార్యక్రమం రెండవ రోజు ఉత్సాహం సాగింది. చంద్రగిరి నియోజకవర్గం ఇంచార్జ్ "పులివర్తి నాని" ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజల సమస్యలను సేకరించారు. పులివర్తి నానికి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. అడుగడుగునా నీరాజనాలు పలికారు. ఆయన ఇంటి ఇంటి తిరుగుతూ సమస్యలను సేకరించారు.వైసీపీ అరాచక పాలనలో అన్యాయమైన ప్రజల గుండెల్లో నిబ్బరాన్ని, ఆత్మవిశ్వాసాన్ని నింపుతూ కార్యక్రమాన్ని కొనసాగించారు. "అయ్యా" ఫించన్ తొలగించారు...!! వెంకటపతి కాలనీలో 70ఏళ్ల వృద్ధురాలు "లక్ష్మీ దేవమ్మ"కు కారు ఉందని ఫించన్ తొలగించారు. 9 నెలలుగా పూట గడవడం కష్టంగా ఉందంటూ ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. బాడుగ కట్టేందుకు కూడా తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తోందని తెలిపి కన్నీటిపర్యతమైంది. ఆమెను ఓదార్చి.. త్వరలో చంద్రన్న ప్రభుత్వం వస్తుందని, అకారణంగా తొలగించిన ఫించన్లు మంజూరు చేయిస్తానని నాని భరోసా ఇచ్చారు.

"అన్నా" ఉద్యోగం లేక ఆటో నడుపుతున్నా..! అన్నా డిగ్రీ వరకు చదువుకున్నాను. ఉద్యోగం రాక, కుటుంబ పోషణకు ఆటో నడుపుతున్నాను. కుటుంబ పోషణ భారమౌతోంది. నాలా పంచాయితీలో చాలా మంది చదువుకుని నిరుద్యోగులుగా మిగిలిపోయారు. ప్రతి యాడాది జాబ్ క్యాలెండర్ తీసుకువస్తామని వైసీపీ సర్కార్ నిరుద్యోగులను మోసం చేసిందని ఓ నిరుద్యోగి వివరించారు. యువగళం పాదయాత్ర సందర్భంగా తొండవాడ బహిరంగ సభలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన హామీని పులివర్తి నాని గుర్తు చేశారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే నిరుద్యోగుల సమస్యలకు పరిష్కారం లభిస్తుందన్నారు."బాబు" బాడుగలు కట్టలేక పోతున్నాం ...!!వెంకటపతి, సప్తగిరి కాలనీల్లో ప్రధానంగా పేదలు సొంత ఇల్లు లేక బాడుగలు కట్టలేకపోతున్నామని వాపోయారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలకు మాత్రమే లబ్ధి చేకూరేలా ప్రజాప్రతినిధులు, అధికారులు వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పంచాయితీని ముక్కలు, ముక్కలు చేసి వారి జేబులు నింపుకుంటున్నారని పులివర్తి నాని మండిపడ్డారు. టీడీపీ అధికారంలోకి రాగానే అక్రమాలకు పాల్పడిన వారి చిట్టా తీసి తాటతీస్తామని అన్నారు.పర్యటించిన రెండు కాలనీల్లో ఇంటి ఇంటికి సమస్యలే... ఏం చేస్తున్నారు ఎమ్మెల్యే...?? అని "పులివర్తి నాని" ప్రశ్నించారు. 2024లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తుందని ప్రజల సమస్యలు పరిష్కారిస్తానని హామీ ఇచ్చారు.

ప్రభుత్వ కార్యాలయాల్లో ఆర్డీవో ఆకస్మిక తనిఖీలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: సూళ్లూరుపేట లోని తహసిల్దార్ కార్యాలయం మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం గృహ నిర్మాణ శాఖ ఏఈ కార్యాలయాల్లో ఆర్డీవో ఆర్ చంద్రముని ఆకస్మిక తనిఖీలు చేశారు తనిఖీల్లో భాగంగా ఉద్యోగుల హాజరు పట్టీలను తనిఖీ చేసి ఆలస్యంగా వచ్చిన సిబ్బందిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు ప్రజలకు అందుబాటులో ఉండి ఏ సమస్య మీద ప్రజలు అర్జీ ఇచ్చిన దాన్ని సకాలంలో పరిశీలించాలని హితబోధ చేశారు ఆలస్యంగా విధులకు హాజరైతే చర్యలు తప్పవని హెచ్చరించారు ప్రజలు ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి సుధీర ప్రాంతాల నుంచి ప్రభుత్వ కార్యాలయాలకు వస్తే సిబ్బంది లేకపోవడంపై దురుసు ప్రవర్తన చేయకూడదని వారి సమస్యను సున్నితంగా పరిష్కరింపజేసి ప్రజలలో ఉత్తమ అధికారిగా గుర్తింపు పొందాలని ఆర్డీఓ సూచించారు విధులకు గైహాజరైన సిబ్బందిపై వేటు తప్పదని నిర్ణీత సమయానికి ప్రభుత్వ కార్యాలయాలకు చేరుకొని ప్రజలకు అందుబాటులో ఉండాలని సూచించారు అనంతరం రికార్డులను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు

మాట ఇస్తే నిలబెట్టుకునే నైజం ఒక్క తెలుగుదేశం పార్టీకే సాధ్యం

24గంటల్లో...మాట నిలబెట్టుకున్న "పులివర్తి నాని"

నడవలేని స్థితిలో ఉన్న మహిళకు వీల్ చైర్

విశాలాంధ్ర -తిరుపతి రూరల్ : తిరుపతి రూరల్ మండలం, ఉమ్మడి మంగళం పంచాయితీ, వెంకటేశ్వర కాలనీలో నడవలేని స్థితిలో ఉన్న మునిరత్నమ్మను మొదటి రోజు "మీ ఇంటి వద్దకు.. మీ పులివర్తి నాని" కార్యక్రమంలో చంద్రగిరి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పులివర్తి నాని గుర్తించారు. 3 ఏళ్ల క్రితం వెన్నుపూస ఆపరేషన్ చేయించుకున్నాని..అప్పటి నుంచి నడవలేకపోతున్నానని వాపోయింది. ఆమె పరిస్థితి చూసి చలించిపోయిన పులివర్తి నాని వీల్ చైర్ ఇస్తానని హామీ ఇచ్చారు. రెండవ రోజు కార్యక్రమంలో ఇచ్చిన మాటను పులివర్తి నాని నిలబెట్టుకున్నారు.నాణ్యమైన వీల్ చైర్ తెప్పించి మునిరత్నమ్మకు అందజేశారు. మునిరత్నమ్మ ధన్యవాదాలు తెలిపారు.

సార్వత్రిక ఎన్నికలు సజావుగా జరిగేందుకు

స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ఏర్పాటుకు చర్యలు

: ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ఆదేశాలను, ఎన్నికల నిబంధనలను అమలు చేస్తాం: జిల్లా కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : రానున్న సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి శ్రీ ముఖేష్ కుమార్ మీనా ఆఫీసర్ వెలగపూడి నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితాలో మార్పులు చేర్పులు, ఎన్నికలు సజావుగా జరిగేందుకు స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ఏర్పాటుకు చర్యలు, పెండింగ్ ఎన్నికల అంశాలు, ప్రింటింగ్ ఆఫ్ పివిసి ఎపిక్ కార్డులు ప్రింటింగ్ సరఫరా మరియు సంబంధిత ఓటరుకు స్పీడ్ పోస్ట్ ద్వారా పంపడం రానున్న సార్వత్రిక ఎన్నికల లో అనుసరించాల్సిన విధివిధానాలపై తదితర అంశాలపై సమీక్షించగా తిరుపతి జిల్లా నుండి జిల్లా కలెక్టర్ కె వెంకటరమణారెడ్డి జేసీ డి కే బాలాజీ తో కలిసి కలెక్టరేట్ నుండి హాజరయ్యారు.గురువారం మధ్యాహ్నంరాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ సుమోటో గా ఓటర్లను తొలగించ రాదని, నోటీస్ ఇచ్చిన తర్వాత సరిచూసుకుని మాత్రమే తదుపరి చర్యలు తీసుకోవాలని సూచించారు. బి ఎల్ ఓ రిజిస్టర్ నిర్వహణ ఉండాలని, ఈ నెల ఆఖరి లోపు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ ఆర్ ఓ నెట్ 2.0 ఈనెల 17 నుండి అందుబాటులోకి రానున్నదని అన్నారు. పెండింగ్ క్లైమ్స్, అబ్జెక్షన్స్ పై దృష్టి సారించి పరిష్కరించే దిశలో చర్యలు చేపట్టాలని ఆదేశించారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నిర్వహణ సజావుగా జరిగేందుకు ఎలెక్టోరల్ రోల్, పోలింగ్ స్టేషన్ల గుర్తింపు, ఈ వి ఎం, ప్లానింగ్, పోలింగ్ సిబ్బంది, బ్యాలెట్ పేపర్, లా అండ్ ఆర్డర్, ఎలక్షన్ వ్యయం పర్యవేక్షణ, ఎన్నికల ప్రవర్తనా నియమావళి, పోలింగ్, కౌంటింగ్ తదితర అంశాలపై ప్రణాళిక రచించుకుని ఒక పద్ధతిగా ముందుకు వెళ్లేలా ఒక స్టాండర్డ్ ఆపరేటింగ్ సిస్టం ఏర్పాటుకు వివిధ జిల్లాల కలెక్టర్లు మరియు జిల్లా ఎన్నికల అధికారులతో కమిటీ లు ఏర్పాటు చేసి ఎస్ ఓ పి కేంద్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు లోబడి ఉండేలా నెల ఆఖరి లోపు ఒక మ్యాన్యువల్ తయారు అవ్వాలని సూచించారు. అంతే కాకుండా ఈవిఎం లు, వివి ప్యాట్ వాటి సంబంధిత పరికరాలను భద్ర పరుచుటకు గోడౌన్ లు పూర్తి స్థాయిలో భద్రత ప్రమాణాలు మేరకు అందుబాటులో ఉండేలా చూడాలనీ, తొందరలోనే ఈవిఎం, వివిప్యాట్, బియు, సియు, బ్యాటరీ తదితరాలు అన్ని జిల్లాలకు అందేలా షెడ్యూల్ ను పంపుతామని సంసిద్ధంగా ఉండాలని కలెక్టర్లకు సూచించారు.ఈ సందర్భంగా కలెక్టర్ వివరిస్తూ జనవరి 5, 2023 నాటికి జిల్లాలోని ఓటర్ల తుది జాబితా మేరకు పురుషులు 847343, మహిళలు 879992, ట్రాన్స్ జెండర్లు 241 వెరసి మొత్తం 1727576 గా నమోదు అయ్యారని దీనికి సంబంధించి 2112 పోలింగ్ స్టేషన్లు గుర్తించడం జరిగిందని వివరించారు. ప్రధాన ఎన్నికల అధికారి వారి నుండి సమయానుసారంగా వచ్చే ఆదేశాలను అమలు చేస్తామని తెలిపారు. జిల్లాలో ఈ పి రేషియో, జెండర్ రేషియో అంశాలను వివరించి 18-19 సం. ల యువత ను గుర్తించి నమోదుకు తగు చర్యలు చేపడతామని, బిఎల్ఓ లు రిజిస్టర్లు నిర్వహణ, గిరిజన ఓటర్లను కవర్ అయ్యేలా చర్యలు చేపడతామని అన్నారు. ఎస్ఓపి తయారీలో తిరుపతి జిల్లాకు కేటాయించిన బూత్ క్యాప్చరింగ్, రిసెప్షన్ ఏర్పాట్ల సబ్జెక్టు లపై సకాలంలో నివేదిక పూర్తి స్థాయిలో అందజేస్తామని సి ఈ ఓ వారికి తెలిపారు. పివిసి ఎపిక్ కార్డులు ప్రింటింగ్ ఏజెన్సీ నుండి అందాయని వెంటనే అందిన వాటిని అందినట్లుగా స్పీడ్ పోస్ట్ ద్వారా సంబంధిత ఓటరుకు పంపడం జరుగుతుందని తెలిపారు.

15 నుండి 61 రోజులు సముద్రంలో చేపల వేట నిషేధం : కలెక్టర్

విశాలాంధ్ర - తిరుపతి : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రాదేశిక సముద్ర జలాలలో చేపల వేట చేయు యాంత్రిక పడవలు అనగా మెకనైజ్డ్ మరియు మోటారు బోట్ లు ద్వారా నిర్వహించు అన్ని రకాల చేపల వేట ను ఈ నెల 15 నుండి జూన్ 14 వరకు 61 రోజులు పాటు ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు చేపల వేట నిషేధం అమలులో ఉంటాయని జిల్లా కలెక్టర్ కె.వెంకట రమణ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.సముద్ర జలాలలో చేపల వేట నిషేధం ఉద్దేశ్యం - వివిధ చేప, రొయ్యల జాతులు సంతానోత్పత్తి కాలములో తల్లి చేపలు మరియు రొయ్యలను సంరక్షించడం , వాటి సంతతి పెరుగుదలను ప్రత్సహించడం , తద్వారా సముద్ర మత్స్య సంపద సుస్థిరతను సాధించడూ కోసమని అన్నారు. సముద్ర జలాలలో యాంత్రిక పడవలు (మెకనైజ్డ్ మరియు మోటారు బోట్లు) పై మత్స్య కారులు ఎటువంటి చేపల వేట చేయకుండా మత్స్య అభివృద్ధికి సహకరించాలని తెలిపారు. నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించి చేపల వేట చేసిన యెడల ఆయా బోట్ల యజమానులు ఆంధ్ర ప్రదేశ్ సముద్ర మత్స్య క్రమ బద్ధీకరణ చట్టము 1994, సెక్షన్ (4) ను అనుసరించి శిక్షర్హులు , అట్టి వారి బోట్లను, బోట్లలో ఉండే మత్స్య సంపదను స్వాధీన పరచుకొనుటయే గాక, జరిమానా విధిస్తు , డీజీల్, ఆయిల్ రాయితీ మరియు ప్రబత్వం అందించే అన్ని రకముల రాయితీ సౌకర్యాలను నిలుపుదల చేయబడునని తెలిపారు.ఈ నిషిద్ధ కాలమును ఖచ్చితంగా అమలు చేయుటకై మత్స్యశాఖ , కోస్ట్ గార్డ్ , కోస్టల్ సెక్యూరిటీ పోలీసులు, నేవి మరియు రెవిన్యూ అధికారులతో గస్తీ ఏర్పాటు చేయడమయినదని, కావున మత్స్యకారులు అందరు సహకరించవలసినదిగా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు.

పారిశుధ్య సిబ్బందికి అండగా వుంటాం : మేయర్ , కమిషనర్

హామీలతో సమ్మె విరమించిన తిరుపతి పారిశుధ్య కార్మికులు

విశాలాంధ్ర -తిరుపతి : నగరపాలక పారిశుధ్య సిబ్బందికి అన్ని విధాలా అండగా వుంటామని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు హామి ఇచ్చారు. తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ పారిశుధ్య సిబ్బంది మంగళవారం నుండి చేపట్టిన సమ్మెపై బుధవారం పారిశుధ్య కార్మిక నాయకులతో, సిబ్బందితో ప్రత్యేక సమావేశం నిర్వహించి వారికి అనుకూలమైన హామిలు ఇచ్చి సమ్మెను విరమింపచేయడం జరిగింది. కార్మిక నాయకుడు తులసేంద్ర మాట్లాడుతూ పారిశుధ్య కార్మికులకు తూకివాకం దగ్గరున్న మునిసిపల్ కార్పొరేషన్ కు చెందిన స్థలంలో ఇళ్ళ స్థలాలు ఇవ్వాలని, గత కొన్ని నెలలుగా 33 మంది డ్రైవర్లకు జీతాలు ఇవ్వలేదని, చెత్తసేకరణ వాహనాలకు ఫిట్ నెట్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని, కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫాం, గ్లౌజులు, జాకెట్లు, బూట్లు వెంటనే ఇవ్వాలనే డిమాండ్లను తెలియజేసినా, పట్టించుకోకపోవడంతో తాము సమ్మెకు వెల్లడం జరిగిందన్నారు. కార్మికుల సమస్యలపై మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు మాట్లాడుతూ కార్మికులకు ఇళ్ళ స్థలాలు ఇచ్చేందుకు తమకు అంగీకారమేనని చెబుతూ మునిసిపల్ స్థలం ఎంత మేరకు వున్నదనే విషయాలను సర్వే చేయించి తదుపరి జరిగే కౌన్సిల్ సమావేశంలో చర్చించి ఆమోదించడం జరుగుతుందన్నారు. 33 మందికి రావాల్సిన జీతాలపై అతి త్వరలో పరిష్కరించడం జరుగుతుందన్నారు. వాహనాలకు ఫిట్ నెస్ సర్టిఫికేట్స్ ఇచ్చేందుకు ఇప్పటికే అన్ని సిద్దంచేసి ఆర్టీవోకు పంపిస్తామన్నారు. కార్మికులకు ఇవ్వాల్సిన యూనిఫాం, రేడియం జాకెట్లు, బూట్లు, గ్లౌజులు త్వరలో అందిస్తామన్నారు. అదేవిధంగా పారిశుధ్యంపై మరింత అవగాహన కోసం ఇండోర్ నగరానికి కార్మికులను పరిశీలన కోసం పంపడం జరుగుతుందని మేయర్ డాక్టర్ శిరీష, కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్లు భూమన అభినయ్ రెడ్డి, ముద్రనారాయణలు తెలిపారు. తమ సమస్యలపై సానుకూలంగ స్పందించినందుకు మేయర్, కమిషనర్, డిప్యూటీ మేయర్లకు, అధికారులకు కార్మిక సంఘ నాయకులు తులసేంద్ర, మదన్ మోహన్ రెడ్డి, దొరస్వామి తదితరులు కృతజ్ఞతలు తెలుపుతూ సమ్మెను విరమిస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమావేశంలో అదనపు కమిషనర్ సునీత, డిప్యూటీ కమిషనర్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, హెల్త్ ఆఫిసర్ డాక్టర్ హరికృష్ణ, రెవెన్యూ అధికారి కె.ఎల్.వర్మ, డిఈ విజయకుమార్ రెడ్డి, శానిటరి సూపర్ వైజర్లు చెంచెయ్య, సుమతి పాల్గొన్నారు.

అభివృద్ధి కావాలంటే టీడీపీని ఆశీర్వదించండి

-బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి

విశాలాంధ్ర-తొట్టంబేడు: అభివృద్ధి కావాలంటే తెలుగుదేశం పార్టీని ఆదరించాలని ఆ పార్టీ శ్రీకాళహస్తి నియోజకవర్గం ఇన్ ఛార్జి బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి కోరారు. 'ఇంటింటికీ మీ బొజ్జల' కార్యక్రమంలో భాగంగా గురువారం ఆయన తొట్టంబేడు మండలం పూడి పంచాయతీ పరిధిలో పర్యటించారు. పూడి పంచాయతీ ప్రజలు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డికి బ్రహ్మరథం పట్టారు. తమ గ్రామంలో నెలకొన్న సమస్యలను ఆయన దృష్టికి తీసుకొచ్చారు. సుధీర్ రెడ్డి ఇంటింటికీ వెళ్లి సమస్యులు ప్రజల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... పూడి పంచాయతీలో తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి హయాంలో జరిగిన అభివృద్ధి తప్ప... నాలుగేళ్ల వైసీపీ పాలనలో ఏ ఒక్క అభివృద్ధి పని చేయలేదన్నారు. నాలుగేళ్లుగా రైతు భరోసా కేంద్రం, సచివాలయం నిర్మాణం పూర్తి చేయలేదన్నారు. ఈ రెండు కార్యాలయాలు పునాదుల్లోనే ఉన్నాయని ఎద్దేవా చేశారు. తన తండ్రి బొజ్జల గోపాలకృష్ణారెడ్డి చేసిన అభివృద్ధి పనుల వద్దకు వెళ్లి సెల్ఫీ ఛాలెంజ్ చేశారు. వైసీపీ నేతలు స్వర్ణముఖినది నుంచి విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పూడి పంచాయతీ పరిధిలో ఎక్కడ చూసినా ఇసుక డంప్ లు కనిపిస్తున్నాయన్నారు. స్వర్ణముఖినది నుంచి విచ్చలవిడిగా ఇసుక అక్రమ రవాణా చేస్తున్నప్పటికీ అధికార యంత్రాంగం ఏం చేస్తోందని ఆయన ప్రశ్నించారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వస్తే ఇసుక అక్రమ రవాణా అడ్డుకుంటామని ఆయన చెప్పారు. వచ్చే ఏడాదిలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో తనను ఆశీర్వదించాలని ప్రజలకు ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షులు గాలి మురళీనాయుడు, రాష్ట్ర కార్యదర్శి గాలి చలపతి నాయుడు, మాజీ పాల సొసైటీ ఛైర్మన్ మునిరాజా నాయుడు, మాజీ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ రంగినేని చెంచయ్య నాయుడు, ప్రతాప్ రెడ్డి, శేషమనాయుడు, చెత్తమనాయుడు, శంకర్ నాయుడు, చంద్రారెడ్డి, పురుషోత్తం, శ్యామ్, చక్రి తదితరులు పాల్గొన్నారు.

కడూరు తాగేళ్లు పాఠశాల సమస్య పరిష్కారం చేయాలి: సిపిఐ

విశాలాంధ్ర- తిరుపతి: తిరుపతి జిల్లా సత్యవేడు నియోజకవర్గం వరదయ్యపాలెం మండలంలోని కడూరు తాగే లీ లో ప్రాథమిక పాఠశాల నిర్మించడంలో దళితులకు గ్రామస్తులకు ఏర్పడ్డ వివాదాన్ని పరిష్కరించాలని అలాగే ఎక్కువ స్థలము ఎక్కువ మంది విద్యార్థులు ఉన్న చోట పాఠశాల నిర్మించాలని సిపిఐ ఆధ్వర్యంలో వరదయ్యపాలెం ఎంపీడీవో ఆఫీసు వద్ద నిరసన కార్యక్రమం జరిగింది ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి అంబాకం చిన్ని రాజు మాట్లాడుతూ కడూరు తాగేది వెల్లటూరు తాగేది రెండు పంచాయతీల సరిహద్దులో ఉన్న ప్రాథమిక పాఠశాల పాడుబడి పాతదైపోయి పెచ్చులూరి పడటం వల్ల ఎమ్మెల్యే గారి దృష్టికి గ్రామస్తులు తీసుకొని పోగా ఎమ్మెల్యే గారు వెంటనే స్పందించి పాఠశాలకు 40 లక్షల రూపాయలను ప్రభుత్వం ద్వారా మంజూరు చేయించడం జరిగిందని పాఠశాల కట్టడానికి ఒక దాత ఆరాకర పొలం ముందుకు రాగా కడూరు తాగేది దళితులు పాఠశాలను ఇక్కడే నిర్మించాలని చెప్పి కోరడం జరిగింది అయితే గతంలో ఉన్న పాఠశాల నల్లటూరు తాగేళ్లు పంచాయతీలో ఉన్నందున ఇక్కడే కట్టాలని చెప్పి గ్రామస్తులు కోరడం వివాదానికి వివాదానికి దారితీసిందని చిన్ని రాజు అన్నారు. అయితే వివాదాన్ని పరిష్కరించడానికి ఇరు వర్గాలతో అధికారులు ప్రజాప్రతినిధులు సంప్రదింపులు జరిపి పరిష్కారం చేయకుండా కులాల మధ్య రెచ్చగొట్టారని చెప్పి చిన్ని రాజా ఆరోపించారు ఇకనైనా ప్రజాప్రతినిధులు అధికారులు ఈ పాఠశాల సమస్యలు పరిష్కారం చేయడానికి ఊరుకోవాలని అని కోరారు ఎంపీడీవో ఆఫీసులో జరుగుతున్నటువంటి సర్పంచులు ఎంపీటీసీలు జడ్పిటిసి జనరల్ బాడీ సమావేశంలో ఎక్కువమంది విద్యార్థులు ఎక్కువ శాతం స్థలం ఉన్న దగ్గరే పాఠశాల నిర్మించే విధంగా ఏకగ్రీవ తీర్మానం చేయాలని మండల ప్రజా ప్రతినిధులకు అధికారులకు ఆయన విజ్ఞప్తి చేశారు. పాఠశాల నిర్మించే విషయాన్ని పరిష్కారం చేయకపోతే రానున్న కాలంలో కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో పేదల సమీకరించి పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు చేస్తామని ఆయన హెచ్చరించారు ఈ నిరసన ధర్నా కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి తరుణ్ కుమార్ ఏఐవైఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యులు మురళి గ్రామస్తులు రామకృష్ణ సుబ్రహ్మణ్యం కస్తూరి అయ్యా తదితరులు పాల్గొన్నారు.

సర్వే రాళ్ళు నాటే ప్రక్రియను వేగవంతం చేయండిలి

సి.సి.ఎల్.ఏ. స్పెషల్ చీఫ్ సెక్రెటరీ సాయిప్రసాద్

విశాలాంధ్ర - తిరుపతి : ఆయా గ్రామాలలో నిర్దేశించుకున్న గడువులోగా సర్వే రాళ్ల నాటే ప్రక్రియను వేగవంతం చేసేలా చూడాలని సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ జి.సాయిప్రసాద్ అన్ని జిల్లాల కలెక్టర్ లను ఆదేశించారు. గురువారం విజయవాడ సి.సి.ఎల్.ఏ. కార్యాలయం నుండి స్పెషల్ చీఫ్ సెక్రెటరీ వెబ్ ల్యాండ్, సర్వే రాళ్ల నాటే ప్రక్రియ, భూ హక్కు పత్రాల పంపిణీ, తదితర అంశాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కన్ఫెరెన్స్ నిర్వహించగా జిల్లా కలెక్టరేట్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ డి.కె.బాలాజీ, డి.ఆర్.ఓ. శ్రీనివాస రావు, జిల్లా సర్వే అధికారి జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సంధర్భంగా సి.సి.ఎల్.ఏ స్పెషల్ చీఫ్ సెక్రెటరీ మాట్లాడుతూ.. సర్వేరాళ్ళు నాటే ప్రక్రియను నిర్దేశించిన గడువులోగా త్వరిత గతిన పూర్తి చేయాలన్నారు. రైతుల భూ విస్తీర్ణంతోపాటు వెబ్ ల్యాండ్ లో నమోదు అయిన భూ విస్తీర్ణమును సరిపోల్చుకో వాలని అన్నారు. వీడియో కన్ఫెరెన్స్ అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్ సంబందిత అధికారులతో మాట్లాడుతూ.. రీ సర్వే ప్రక్రియలో భాగంగా జిల్లాలో మొదటి దశ కు సంబంధించి 39322 సర్వే రాళ్ళు నాటే లక్ష్యంలో భాగంగా 21396 సర్వే నాటే ప్రక్రియను పూర్తయిందని మిగిలిన పనులను గడువులోపు పూర్తయ్యేలా చూడాలని అన్నారు. సర్వే రాళ్ల నాటే ప్రక్రియలో భాగంగా ఎక్కువమందితో టీం వర్క్ గా పని చేస్తే రాళ్ల నాటే ప్రక్రియ పూర్తి అవుతుందన్నారు.

వేద పరిరక్షణ ట్రస్టుకు రూ. 10 లక్షల విరాళం

విశాలాంధ్ర - తిరుపతి : అనంతపురం కు చెందిన పి.శ్రీధర్ దంపతులు గురువారం టీటీడీ వేద పరిరక్షణ ట్రస్ట్ కు రూ 10,11,116 విరాళం అందజేశారు. ఈ మేరకు డిడిని గురువారం టీటీడీ పరిపాలన భవనంలో ఈవో ఎవి ధర్మా రెడ్డికి అందచేశారు. ఎస్వీబీసీ సిఈవో షణ్ముఖ్ కుమార్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు తొలి అడుగు : ఎంపీ

విశాలాంధ్ర - తిరుపతి : ప్రతిపాదిత తిరుపతి ఇన్నోవేషన్ హబ్ యొక్క మొదటి సమావేశం ఈరోజు ఎస్వీ యూనివర్సిటీలో జరిగింది. ఈ సమావేశానికి తిరుపతి ఎంపీ డాక్టర్ గురుమూర్తి, ఎస్వీ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.రాజా రెడ్డి మరియు ఎస్ఆర్ఎం యూనివర్సిటీ ప్రొఫెసర్ వైస్ ఛాన్సలర్ నారాయణరావు పాల్గొన్నారు.ఈ సందర్భగా తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి మాట్లాడుతూ క్రీస్తు శకానికి పూర్వమే తిరుపతి విద్యా క్షేత్రంగా ప్రఖ్యాతి గాంచినదని పలు గ్రంథాల ద్వారా పొందు పరచబడిందని అన్నారు. ఈనాటి విశ్వవిద్యాలయాలు మన భారతీయ విజ్ఞాన దిగ్విజయ యాత్రను విద్యార్థులకు విశ్వవిద్యాలయాల ప్రతిష్టను పెంచుతూ విజ్ఞాన జ్యోతిని వెలిగించాలని అందుకోసం అందరం కలిసి కృషి చేద్దామని పిలుపునిచ్చారు.ముఖ్యంగా తిరుపతిలో డిపార్ట్మెంట్ ఆఫ్ సైన్స్ -టెక్నాలజీ స్పాన్సర్ చేయబడిన పరిశ్రమ మరియు విద్యాసంస్థల సహకారంతో ఇన్నోవేషన్ హబ్ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించబడింది. ప్రెసిషన్ ఇంజనీరింగ్, రోబోటిక్స్, సైబర్ సెక్యూరిటీ, క్వాంటం టెక్నాలజీస్, ఏఐ ఆధారిత సెన్సార్లు మరియు ఆరోగ్య సంరక్షణ పరికరాలు, సోలార్ వాహనాలు, హైడ్రోజన్ ఉత్పత్తి, క్లీన్ ఎనర్జీ, మెటల్ ఫోమ్స్, హై ఎనర్జీ మెటల్స్, వేస్ట్ టు వెల్త్ వంటి ఎంపిక చేసిన రంగాలలో పరిశోధన మరియు ఆవిష్కరణలు, కార్బన్ క్యాప్చర్, సంకలిత తయారీ మొదలైనవి. యూజీ, పిజి విద్యార్థులకు ఇంటర్న్షిప్లు, పేటెంట్లను దాఖలు చేయడం మరియు ప్రచురించడం, టెక్నాలజీ బదిలీ మరియు స్టార్ట్-అప్లు మరియు డెవలప్మెంట్ ప్రోటోటైప్ పరికరాల స్థాపనకు కూడా హబ్ మద్దతు ఇస్తుంది.తిరుపతి మరియు చుట్టుపక్కల వివిధ సంస్థలను కలుపుకొని తిరుపతిలో ఇన్నోవేషన్ హబ్ను ఏర్పాటు చేసేందుకు ఆసక్తిగా ఉన్నామని తిరుపతి ఎంపీ గురుమూర్తి తెలియజేయగా ప్రొ.కె.రాజా రెడ్డి వైస్ ఛాన్సలర్ ఇన్నోవేషన్ హబ్ ఏర్పాటుకు మద్దతు ఇస్తామని అన్ని సౌకర్యాలను విస్తరింపజేస్తామని తెలిపారు. ఐఐటి-తిరుపతి, ఐజర్- తిరుపతి,శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం,స్విమ్స్, ఎన్ఏఆర్ఎల్, గాథంకి మరియు ఎస్వి యూనివర్సిటీ, అమరావతికి చెందిన వివిధ సంస్థల సభ్యులు చర్చల్లో పాల్గొన్నారు. 2 నెలల వ్యవధిలో డీపీఆర్ సిద్ధమవుతుందని తెలియజేసారు.

వాడ వాడల అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో నిర్వహించండి

దళిత హక్కుల పోరాట సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య పిలుపు

విశాలాంధ్ర- తిరుపతి : భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 132వ జయంతి సంద ర్భంగా ఏప్రిల్ 14వ తేదీన జిల్లా వ్యాపితంగా వాడ వాడల జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వ హించి జ్ఞాన సభలు నిర్వహించాలని దళిత హక్కుల పోరాట సమితి ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత గిరిజనులపై దాడులూ నిత్యాకృత్యమవుతున్నాయని, మహిళలపై అత్యాచారలూ ఎక్కువైనాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పల్లెల్లో ఇప్పటికి వివక్షత కొనసాగుతోంది అని అన్నారు. మనకు స్వతంత్రం వచ్చి 75 సంవత్సరాలు పూర్తవుతున్న, యువతీ యువకుల్లో నిరుద్యోగం పెరుగుతుందని యువతీ, యువకులకు, ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా యువతీ యువకులు తప్పుదారి పడుతున్నారు. ఈ 132వ జయంతి సందర్భంగా ప్రభుత్వాలు యువతీ, యువకులకు, ఉపాధి కల్పించి యువతను పెడమార్గం పట్టకుండా, చూడాలని ఆయన కోరారు. పైన పేర్కొన్న వివక్షత, దళిత గిరిజనుల మీద దాడులు, మహిళల మీద అత్యాచారలూ, ఈలాంటి సంఘటనల నివారణకి ఐక్య ఉద్యమాల నిర్వహించాలని పిలుపునిచ్చారు

విశాలాంధ్ర అక్షరాక్షరం అభ్యుదయం

విలేకరులు కావలెను

విశాలాంధ్ర తెలుగు జాతీయ దినపత్రికలో చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో దిగువ తెలిపిన మండలాల్లో పనిచేయుటకు స్థానికంగా ఉన్న అభ్యర్థులు కావలెను. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై, తెలుగుభాషపై పరిజ్ఞానం ఉండాలి.

పనిచేయవలసిన మండలాలు :

తిరుపతి సిటీ, రామచంద్రాపురం, డక్కిలి, బాలాయపల్లి, డి.వి.సత్రం, నారాయణవనం, వడమాలపేట, నగరి, పెనుమూరు, ఎస్.ఆర్.పురం, పూతలపట్టు, తవణంపల్లి, యాదమరి, చిత్తూరు రూరల్, సదుం, సోమల, శాంతిపురం

గమనిక: ఆయా మండలాల్లో స్థానికులై ఉండాలి

సంప్రదించవలసిన నెంబరు: 94909 52134

విశాలాంధ్ర చిత్తూరు జిల్లా

గణనాధుని సేవలో ప్రముఖులు

విశాలాంధ్ర - ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు న్యాయమూర్తి ఎస్ .సుబ్బారెడ్డి కుటుంబ సభ్యులు మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వ్యవసాయ శాఖ సలహాదారులు తిరుపాల్ రెడ్డి కానిపాకం విచ్చేశారు. వీరిని ఆలయ చైర్మన్ ఏ. మోహన్ రెడ్డి స్వాగతం పలికి, స్వామివారి ప్రత్యేక దర్శనం కల్పించారు. అనంతరం వేద పండితులచే ఆశీర్వచనం, స్వామివారి చిత్రపటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈఓ విద్యాసాగర్ రెడ్డి, పర్యవేక్షకులు కోదండపాణి, తవణంపల్లి ఎస్సై సుధాకర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఉదారతను చాటుకున్న విజయానంద రెడ్డి

చిత్తూరు -విశాలాంధ్ర: ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి మరోమారు తన ఉదారతను చాటుకున్నారు. చిత్తూరు మార్కెట్ ను వేలం పాట పాడి రైతులకు, చిరు వ్యాపారస్తులకు మార్కెట్ గెట్ వసూళ్లు లేకుండా విముక్తి కల్పించారు. గతంలో చిత్తూరు మార్కెట్లో రైతులు వ్యాపారస్తులు తమ ఉత్పత్తులను విక్రయించుకోవాలంటే మార్కెట్ వేలంపాట దక్కించుకున్న గుత్తేదారులకు నిర్ణయించిన రేట్ల ప్రకారం మార్కెట్ గేట్ ను చెల్లించాల్సి ఉండేది. అయితే గత రెండు సంవత్సరాలుగా ఆర్టీసీ వైస్ చైర్మన్ విజయేందర్ రెడ్డి ఈ వేలం పాట ద గ్గించుకుని తానే స్వయంగా నగంపాలక సంస్థకు నిధులు చెల్లిస్తూ, చిత్తూరు మార్కెట్లో రైతులు చిరు వ్యాపారస్తులు విక్రయాలకు సంబంధించి గేటు వసూళ్లకు విముక్తి కల్పించారు, తాజాగా మూడోసారి కూడా ఆయన వేలం పాటను దక్కించుకుని చిత్తూరు మార్కెట్లో రైతులు ,చిరు వ్యాపారస్తులు ఎలాంటి గేట్ డబ్బులు చెల్లించకుండా తమ ఉత్పత్తులను నేరుగా విక్రయించుకునే సదుపాయాన్ని కల్పించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు, చిరు వ్యాపారస్తులు విజయానంద రెడ్డికి అభినందనలు తెలియజేశారు.

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు ప్రధానం చేసిన ఎమ్మెల్సీ భరత్

విశాలాంధ్ర - కుప్పం : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని పాతపేట, గాండ్ల వీధికి చెందిన జీవర త్నం బార్య జె.రాణి అనే ఆమెకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా 1 లక్ష 50 వేల రూపాయలు కె ఆర్ జె భరత్ చొరవతో రిలీజ్ అయింది. జె.రాణి అనే మహిళ అనారోగ్య కారణాలతో వైద్యం నిమిత్తం ఎక్కువగా అప్పులు పాలయ్యారు అని, మరలా చికిత్స చేసుకోవాల్సిన అవసరం వుందని ఎమ్మెల్సీ కె ఆర్ జె భరత్ కు విన్నవించడం తో ఆయన సానుకూలంగా స్పందించి సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రిలీజ్ చేయించి 1 లక్ష 50 వేల రూపాయల చెక్కును వారి కుటుంబీకులకు అందించారు. ఈ చెక్కుప్రధానం కార్యక్రమం లో కుప్పం మున్సిపాలిటీ చైర్మన్ డా. సుధీర్ , వైస్ చైర్మన్ మునస్వామి, పార్టీనేతలు పాల్గొన్నారు.

కరీముల్లాను పరామర్శించిన చల్లా బాబు

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలం కల్లూరు టిడిపి మైనార్టీ నాయకులు కరీముల్లా ను పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రా రెడ్డి గురువారం పరామ ర్శించారు ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి తిరుపతిలో చికిత్స పొందుతున్న కరీము ల్లాను చల్లా రామచంద్రారెడ్డి పరామర్శించి ధైర్యం చెప్పారు. అన్ని విధాల అండగా ఉంటానని అన్నారు.

ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకోవాలి

విశాలాంధ్ర - పాలసముద్రం : ప్రతి రైతు భూసార పరీక్షలు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఢిల్లీ ప్రసాద్ అన్నారు ఆర్ బి కే సిబ్బంది మరియు రైతులతో మంగళవారం నాడు శ్రీ కావే రాజపురం రైతు భరోసా కేంద్రంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్క రైతు భూసార పరీక్ష చేసుకోవడం వల్ల భూమి యొక్క సామర్థ్యత తెలుసుకోవచ్చునన్నారు దీని ద్వారా రైతులు తమ పొలంలో ఎంత మోతాదులో ఎరువులు వాడాలి ఏ ఎరువులు వాడాలి అని తెలుసుకుని భూ సామర్థ్యతను పెంచుకోవచ్చును అన్నారు రైతులు అధికారుల సూచన మేరకు మట్టిని సేకరించి వ్యవసాయ అధికారులకు ఇస్తే వాటిని తిరుపతి ల్యాబ్ కు పంపి పరీక్షించి ఫలితాలను రైతులకు ఇస్తామన్నారు తద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చునున్నారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అన్బలగన్ వైస్ ఎంపీపీ శేఖర్ మండడి సర్పంచ్ గాలి మహేష్ మాజీ మండల కన్వీనర్ సుబ్రహ్మణ్యం రెడ్డి రైతు భరోసా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

విశాలాంధ్ర-పులిచెర్ల-కల్లూరు: పులిచెర్ల మండలంలో నూతనంగా పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు భరోసా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి హరిప్రసాద్ ఒక ప్రకటనలో కోరారు. మండలంలో రైతు భరోసా పథకానికి రైతులు పాస్ బుక్ కు, ఆధార్ కార్డు తో సమీప రైతు భరోసా కేంద్రంలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. 2023- 24 సంవత్సరానికి దరఖాస్తు చేసుకున్న రైతులుఅర్హులు అవుతారని ఈ పథకాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

నాగ శయనంకు పలువురు నివాళులు

విశాలాంధ్ర - కార్వేటినగరం : విశ్రాంతి ఉపాధ్యాయులు ఎందరినో ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దిన నాగ సాయినం రిటైర్డ్ ఉపాధ్యాయులు మృతి చెందారు. కార్వేటి నగరంలోని మండపం వీధిలో స్వగృహం నందు కార్వేటి నగరం మండలం ఎంపీపీ లతా బాలాజీ, కార్వేటి నగర్ సర్పంచ్ ఎం ధనంజయవర్మ, లు నాగ సాయినం కు పూలమాలవేసి నివాళులర్పించారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నాగ సాయినం వద్ద చదువుకున్న వారు అధిక సంఖ్యలో ఉపాధ్యాయులుగా పనిచేస్తున్నారని మంచికి మారుపేరని కొనియాడారు. అదేవిధంగా జీడి నెల్లూరు టిడిపి ఇన్చార్జి భీమినేని చిట్టిబాబు నాయుడు, చెంగల్ రావు యాదవ్, వాసుదేవ రెడ్డి, రాజేందర్ రెడ్లు. నివాళులర్పించారు. అదేవిధంగా జీడి నెల్లూరు జనసేన ఇంచార్జ్ పొన్న యుగంధర్ నివాళులర్పించారు. అలాగే విశ్రాంతి సంగం కుమారస్వామి రాజు, అరుణాచలం రెడ్డి, విజయ్ కుమార్ పిల్లే, గటికాచలం నివాళులర్పించారు. అదేవిధంగా పలురూ ఉపాధ్యాయులు పూలమాలవేసి నివాళులర్పించారు.

నేటి నుంచి కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా

సిపిఐ, సిపిఎం ప్రచార భేరి

- పోస్టర్‌ను విడుదల చేసిన సీపీఐ , సిపిఎం జిల్లా కార్యదర్శులు

విశాలాంధ్ర -చిత్తూరు: 'మోడీని గద్దె దింపండి - దేశాన్ని కాపాడండి' అనే నినాదంతో సిపిఐ -సిపిఎం పార్టీలు నేటి నుంచి ఈనెల 30 వ తేదీ వరకు చిత్తూరు జిల్లాలో ప్రచార భేరి నిర్వహిస్తున్నట్లు సిపిఐ జిల్లా కార్యదర్శి నాగరాజన్, సిపిఎం జిల్లా కార్యదర్శి వాడ గంగ రాజు లు తెలిపారు.గురువారం చిత్తూరు ఎంఎస్ ఆర్ సర్కిల్ వద్ద ప్రచార బేరికి సంబంధించిన గోడ పత్రికలను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక నిరంకుశ,మతోన్మాద విధానాలపై అన్ని వర్గాల ప్రజలు పోరాడాలని పిలుపునిచ్చారు..బీజేపీ పాలకులు మోడీ, అమిత్ షా, నిర్మలా సీతారామన్ నేతృత్వంలో ప్రభుత్వ రంగ సంస్థలను కారుచౌకగా ఆదాని,అంబానీ లాంటి బడా కార్పొరేట్ వ్యక్తులకు కూడబెడుతున్నారని ఆరోపించారు.దేశభక్తి పేరుతో భౌతిక వాదులు, ప్రజాస్వామ్యవాదుల పైన దాడులను అరికట్టాలని శాంతియుత పద్ధతిలో ఆందోళన చేస్తున్న వారిపై మోడీ నిరంకుశ విధానాలను వ్యతిరేకంగా ఉద్యమించాలన్నారు.మోడీ ఆంధ్రప్రదేశ్ కు చేస్తున్న ద్రోహం ఇంత అంతా కాదని ,ప్రత్యేక హెూదా,విభజన హామీలు అమలు చేయడంలోను విభజన సాక్షిగా పార్లమెంటులో చేసిన హామీలు రాయలసీమకు ఉత్తరాంధ్రకు ప్రత్యేక ప్యాకేజీలు పోలవరం నిధులు రైల్వే జోన్ లో ఏర్పాటులోనూ నవరత్నాల్లో ఒకటైన విశాఖ ఉక్కు ప్రైవేటుకరణ కుట్ర చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం దాసోహంమంటున్నదని ఆరోపించారు. మోడీ ఆదేశాలకు తలొగ్గి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి జి హుజూర్ అంటూ గంగవరం, కృష్ణపట్నం వంటి ఓడరేవులను, హైడ్రో విద్యుత్ ప్రాజెక్టులను, సోలార్ విద్యుత్ కోసం కోట్ల విలువైన భూములను ఆదానికి సమర్పిస్తున్నట్టు ఆరోపించారు. విద్యుత్ స్మార్ట్ మీటర్లను బిగించి రైతులకు భారాలను మోపుతున్నదన్నారు. జిల్లాల నేటి నుంచి 30 వరకు జరిగే సీపీఐ -సీపీఎం ప్రచారభేరి కార్యక్రమంలో ప్రజలు కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు సురేంద్రన్,లోకయ్య,సిపిఐ నాయకులు దాసరి చంద్ర, ఏ.సత్యమూర్తి, కే.విజయ గౌరీ, కే. రమాదేవి, ఏ. జమిలాబి,హెచ్.బాలజిరావు తదితరులు పాల్గొన్నారు.

రైతులు సాంకేతిక పరిజ్ఞానం పట్ల మక్కువ చూపాలి

ఏపీ జీవనోపాదుల అదనపు డైరెక్టర్ విజయ్‌కుమార్

విశాలాంధ్ర -చిత్తూరు : రైతులు సాంకేతిక పరిజ్ఞానం పట్ల మక్కువ చూపాల్సిన అవసరం ఉందని ఏపీ జీవనోపాదుల అదనపు డైరెక్టర్ డాక్టర్ విజయ్ కుమార్ తెలిపారు. గురువారం డి ఆర్ డి ఏ పి డి తులసి ఇతర అధికారులతో కలిసి ఆయన జిల్లాలో పలు ప్రాంతాల్లో క్షేత్ర స్థాయి పర్యటన చేశారు. ఎస్ఆర్ పురం మండలం నెలవాయి సమీపంలో మహిళా చెరుకు రైతులతో మమేకమై, చెరకు సాగుపరంగా జీవన వనరులు ఎలా ఉన్నాయి. పంట సాగుకు ఎంత ఖర్చు అవుతుంది ,దిగుబడి ఎంత వస్తుంది, మార్కెటింగ్ సదుపాయాలు ఎలా ఉన్నాయి అన్న విషయాలను ఆరా తీశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవన వనరులు పెరగాలంటే సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకొని ఆ దిశగా పంటలను సాగు చేస్తే మంచి దిగుబడితోపాటు అధిక లాభాలు పొందవచ్చునని సూచించారు. ఇందుకు ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. అనంతరం గంగాధర నెల్లూరు మండలం కలవకుండా సమీపంలో తెల్ల జిల్లేడు తో బొమ్మలు తయారు తయారుచేసి ఉపాధి పొందుతున్న మహిళలతో మమేకమయ్యారు. ఈ సందర్భంగా తెల్ల జిల్లేడు బొమ్మల ప్రాముఖ్యత, తయారు చేసే విధానం, మార్కెటింగ్ సదుపాయాలు తదితర విషయాలపై సమీక్షించారు. చేతివృత్తులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం పలు పథకాలను ప్రవేశపెట్టిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా డిఆర్డిఏపీడీ తులసి మాట్లాడుతూ జిల్లాలో పలు ప్రాంతాల్లో స్వయం సహాయ సంఘాల సభ్యులు తెల్ల జిల్లేడుతో వివిధ రకాల బొమ్మలు తయారు చేస్తున్నారని, జిల్లాలో చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి డి ఆర్ డి ఏ ద్వారా రుణాలు అందిస్తున్నామని వివరించారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ చేతివృత్తుల వారిని ప్రోత్సహించడానికి పలు చర్యలు చేపట్టామని, వీరు తయారు చేస్తున్న వస్తువులను మహిళ మార్ట్ లో ఉంచి విక్రయించే అవకాశం కూడా కల్పించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపిఎం మధు ,ఏపీఎం లు సూరి చిరంజీవి ,రోజా ,స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

భూమి ఆరోగ్యంతోనే అధిక దిగుబడి

విశాలాంధ్ర - గంగవరం: భూమి ఆరోగ్యంతో నే వివసాయంలో అధిక దిగుబడి సాధించవచ్చని వ్యవసాయ శాఖ ఏ డీ శివకుమార్ అన్నారు .మండలంలోని గుండుగల్లు రైతు భరోసా కేంద్ర పరిధిలో గురువారం భూమి ఆరోగ్యం - భూసార పరీక్ష చేసే విధానంపై సిబ్బందికి మరియు రైతులకు మండల స్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణలో భాగంగా ఏడిఏ శివకుమార్ గారు మాట్లాడుతూ చెట్లు నీడలోన, ఎరువులు వేసిన దగ్గర, పంటలు ఉండే దగ్గర, గట్ల వెంబడి కాలిబాటల వెంబడి మట్టి సేకరణ చేయకూడదని , ఎటువంటి పంటలు లేకుండా ఖాళీగా ఉండేటటువంటి పొలాలలో పైన ఉన్నటువంటి చెత్తాచెదారాన్ని తొలగించి శుభ్రంగా చేసి %ఎ% ఆకారంలో అర కేజీ వచ్చే విధంగా మట్టి నమూనా సేకరిం చాలని , ఏప్రిల్, మే, నెలలు చాలా అనువైనవని తెలిపారు, దీనితోపాటుగా వివిధ రకాల నేలలో వాటిలో ఉండేటటువంటి వివిధ రకాల పోషకాలు ఎంత మోతాదులో ఉండాలి , వాటి ఆవశ్యకత గురించి వివరించారు., రైతులు వర్షాల ఆధారంగా పండే పొలాలలో మూడు సంవత్సరాలకు ఒకసారి, అదేవిధంగా నీటి ఆధారిత పంటలను పండించే భూములలో మూడు సీజన్లకు ఒకసారి సేకరించిన మట్టిని కూడా పరీక్షా కేంద్రానికి పంపించాలి, ఈ విధంగా పరీక్షించిన తర్వాత భూ పరీక్ష పత్రం ఇవ్వడం జరుగుతుంది, దీంట్లో ఆ భూమిలో ఏ పోషకాలు ఎంత మోతాదులో ఉన్నాయి, ఏ పంటకు ఏ ఏ ఎరువులు ఎంత మోతాదులో వేయాలో చాలా స్పష్టంగా వస్తుందని, భూసార పరీక్ష పత్రం అనుగుణంగా రైతులు ఎరువులను వాడినట్లయితే పెట్టుబడిన తగ్గించుకొని,నాణ్యమైన పంటను, అధిక దిగబడిన పొందవచ్చున్నారు. కార్యక్రమంలో గుండుగల్లు గ్రామ సర్పంచ్ వెంకటరమణ గారు, మండల వ్యవసాయ అధికారిణి హేమలత గారు, రైతు భరోసా అధికారులు, రైతులు పాల్గొన్నారు.

జగనన్న మా భవిష్యత్తు - మాట మీద నిలబడే వ్యక్తి జగనన్న

కులం,మతం, ప్రాంతం, పార్టీ చూడడం" - నగర మేయర్ డాక్టర్ శిరీష

జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో పాల్గొన్న మేయర్ డాక్టర్ శిరీష

విశాలాంధ్ర -తిరుపతి : "జగనన్నే మా భవిష్యత్" కార్యక్రమము 27 డివిజన్ పరిధిలోని చిన్న కాపు వీధి, పెద్ద కాపు వీధి లో గురువారం సాయంత్రం కరపత్రాలను పంచుతూ అందరికీ సంక్షేమ పథకాలు సరిగా అందుతున్నాయా, మళ్ళీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యేందుకు మద్దతు ఇస్తారా అని తెలుసుకొని వారి స్పందనను నమోదు చేశారు. అనంతరం వారి అనుమతితో వారి ఇంటికి "జగనన్నే మా భవిష్యత్" స్టిక్కర్లను అతికించారు. మళ్ళీ సంక్షేమ సారధి జగన్ మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితేనే సంక్షేమ పథకాలు కొనసాగుతాయాని లేని పక్షంలో ఆగిపోతాయాని అన్నారు.మేయర్ మాట్లాడుతూ మాటమీద నిలబడే వ్యక్తిగా ఇప్పటికే జగనన్న, ఇచ్చిన హామీలు 98% నెరవేర్చాడు.కులం,మతం, ప్రాంతం, పార్టీ చూడమని ప్రతి ఒక్కరికి లబ్ధి పొందే విధంగా చర్యలు చర్యలు తీసుకుంటున్నామని తెలియజేశారు.జగనన్న విప్లవాత్మక వార్డు సచివాలయాలు, వాలంటీర్ వ్యవస్థను తెచ్చి, లబ్ధిదారులకు లేదా వారి బ్యాంకు ఖాతాలకు నేరుగా నగదు బదిలీ చేస్తూ అవినీతికి తావు లేకుండా చేశారు.అక్క చెల్లెమ్మలకు ఒక అన్నగా, ఒక తమ్ముడిగా అండగా ఉంటున్నారు.మరోసారి జగనన్నకు అండగా ఉంటామని ప్రజలు కోరుకుంటున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో వై.యస్.ఆర్.సి.పి నాయకులు భరణి యాదవ్, తులసి యాదవ్, రమేష్, వెంకట ముని, గీతా యాదవ్, చిరంజీవి, పురుషోత్తము, కార్యకర్తలు, వార్డు కన్వీనర్లు, గృహ సారుదులు తదితరులు పాల్గొన్నారు.

ఎస్వియూలో జరిగిన సెమినార్లో పాల్గొన్న తిరుపతి ఎంపీ

విశాలాంధ్ర - తిరుపతి : తిరుపతి శ్రీ వెంకటేశ్వర సెనేట్ హాల్లో రేపటి 132వ అంబేద్కర్ జయంతి సందర్భంగా "భారత రాజ్యాంగం" అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. ఈ సెమినార్ కి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సెమినార్లో ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ యువత అంబేద్కర్ ని స్ఫూర్తిగా తీసుకొని ఎన్ని ఒడిదుడుకులు ఎదురైనా, ఎన్ని కష్టాలు ఎదురైనా ఏమాత్రం ఆత్మ విశ్వాసం కోల్పోకుండా ముందుకు వెళ్లాలని పిలుపునిచ్చారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగం నేడు మన దేశ ఉజ్వల భవిష్యత్ కి ఒక ఖర దీపిక అయ్యిందని రాజ్యాంగం బాగా లేకుంటే ఆ దేశ మనుగడ ప్రశ్నార్థకం అవుతుందని ఆయన అన్నారు. నాటి ఆయన కృషికి ఫలితంగా లభించిన రాజ్యాంగ ఫలాలని అందరం ఆస్వాదిస్తున్నామని ప్రతి ఒక్కరూ రాజ్యాంగాన్ని చదవాలని అందులోని అంశాలను ప్రతి ఒక్కరికి తెలియజేయాలని ఈ కార్యక్రమానికి హాజరైన న్యాయ విద్యార్థులకి పిలుపునిచ్చారు.

వరసిద్దుని ఆదాయం 1,07,33,355 రూపాయలు

విశాలాంధ్ర ఐరాల : స్వయంభు వరసిద్ధి వినాయక స్వామి దేవస్థానం నందు హుండీ లెక్కింపు ద్వారా 15 రోజులు గాను 1,07,33,355 రూపాయలు అలాగే బంగారం 62 గ్రాములు, వెండి రెండు కిలోల 850 గ్రాములు, ఫారిన్ కరెన్సీ యూఎస్ఏ డాలర్స్ 267, మలేషియా రింగ్ ఇట్స్ 6, ఆస్ట్రేలియా డాలర్స్ 80, యూ. ఎ.ఈ.దినర్ 5, కెనడా డాలర్స్ 5, న్యూజిలాండ్ డాలర్స్ 480 ఆదాయం వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ ఏ .మోహన్ రెడ్డి, ఈవో వెంకటేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ వి కృష్ణారెడ్డి, రవీంద్రబాబు, విద్యాసాగర్ రెడ్డి, హరి మాధవరెడ్డి, హేమమాలిని, పర్యవేక్షకులు కోదండపాణి, శ్రీనివాస్, రవి, యూనియన్ బ్యాంక్ కానిపాకం శాఖ, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించుకుంటే వీధి పోరాటాలకు సిద్ధం

- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య

విశాలాంధ్ర -నగిరి : ప్రభుత్వ పాఠశాలలో పనిచేయు మధ్యాహ్నం భోజన కార్మికులకు వేతనాలు పెంచి, మహిళా కార్మికుల సమస్యలను పరిష్కరించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంది నగిరి మండలంలో పనిచేయు మధ్యాహ్న భోజన కార్మికుల విస్తృత స్థాయి సమావేశం ఆ యూనియన్ అధ్యక్షురాలు లక్ష్మీ అధ్యక్షతన జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య పాల్గొని మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా స్కీం కార్మికులగా సుమారు రెండు లక్షల మంది (ఆశ అంగన్వాడి మధ్యాహ్న భోజనం పథకం) రాష్ట్ర వ్యాప్తంగా పనిచేయుచున్నారు, మధ్యాహ్నం భోజనం పథకంలో పనిచేయు కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం పౌష్టిక ఆహారం పేరుతో పిల్లలకి రోజుకు ఒక మెనూ పెట్టడం జరుగుతుంది. దానిని ఏఐటియుసి స్వాగతిస్తుంది, ఈరోజు రోజుకు ఒక మెనూతో పాటు ఉదయం పూట రాగిజావని కూడా అందించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుని అమలు పరుస్తున్నది. కానీ వారికి జీతాలు పెంచాలని, రోజువారి పెరుగుతున్న ధరలకు అనుగుణంగా పిల్లలకు 15 రూపాయి చెల్లించాలని, హలో అన్ని ప్రభుత్వ పాఠశాలకు గ్యాస్ సిలిండర్ పూర్తి సబ్సిడీ కింద 500 రూపాయలకు ఇచ్చి వంట సామాగ్రి పాత్రలను ప్రభుత్వం కొని ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వాలు మారే కొద్దీ రాజకీయ ఒత్తిళ్ళతో కార్మికులను మార్చే పద్ధతిని మానుకోవాలని, రిటైర్మెంట్ బెనిఫిట్ కింద 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దశలవారీగా ఆందోళన కార్యక్రమాన్ని రూపొందించి ప్రభుత్వం ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరాటం చేస్తామని మహిళా కార్మికుల కలిసి రావాలని పిలుపునిచ్చారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం న్యాయబద్ధంగా జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్నం భోజన పథకం కార్మిక యూనియన్ నాయకులు లక్ష్మీ భారతి సరస్వతి వనిత పుష్ప సావిత్రి కుప్పమ్మ మునెమ్మ రాణమ్మ వసుధ మహిళా కార్మికుల పాల్గొన్నారు.

త్వరలో కోవిడ్ పరీక్షలు ప్రారంభం

విశాలాంధ్ర - పలమనేరు : పలమనేరు ఏరియా ఆసుపత్రి నందు ముందస్తు కోవిడ్ మార్క్ డ్రిల్ లో భాగంలో అందు బాటులో ఉన్న ఆక్సిజన్ బెడ్స్ వెంటిలెటర్స్ కోవిడ్ పరీక్షలువాటి నిర్వహణ పై జిల్లా మలేరియా అధికారి శ్రీనివాసులు ఆసుపత్రి నర్సింగ్ సూపరిండెంట్ గారితో చర్చించారు.వాటి నిర్వహనకు సూచనలు ఇవ్వడము జరిగిందన్నారు. పై అధికారులు సూచనలు మేరకు కోవిడ్ పరీక్షలు త్వరలో నిర్వహిస్తామని తెలిపారు.ఆక్సిజన్ నిల్వ మిగిలిన అన్ని అంశాలను చర్చించారు.ఈ కార్యక్రమంలో మండల ఆరోగ్య విస్తారణాదికారి జయశంకర్ ,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఒలంపియాడ్ పరీక్షల్లో సత్తా చాటిన శ్రీ చైతన్య టెక్నో విద్యార్థులు

విశాలాంధ్ర - పలమనేరు : స్థానిక గుడియాత్తం రోడ్డు నందు శ్రీ చైతన్య టెక్నో పాఠశాలలో గురువారం ప్రతి ఏటా సబ్జెక్టుల వారీగా పాఠశాల స్థాయిలో ఎం టి ఎస్ ఓ జి టి ఎస్ ఓ ఒలంపియాడ్ పరీక్షలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. పాఠశాల ప్రాంగణంలో ఉదయం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులు ప్రస్తుత పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఎలాంటి పరీక్షలనైనా ఎదుర్కొనే సామర్థ్యాన్ని తార్కిక జ్ఞానాన్ని పొందడం అత్యంత అవసరమని అందుకు దోహదపడే అన్ని రకాల పరీక్షల్లో పాల్గొనాలని ప్రిన్సిపాల్ త్రిలోత్తమ సూచించారు. అన్ని విభాగాలలో కలిపి రెండవ బహుమతిగా ఫైర్ బొట్టు స్మార్ట్ వాచ్ నాలుగవ బహుమతిగా స్కైబాక్స్ బిఎసికె, పిఏ సి కే , ఐదవ బహుమతిగా ఫింగర్స్ ఎస్ ఐ ఓ హెడ్ సెట్ -2 కన్సలేషన్ ప్రైస్ గా క్లాసుమేట్ జామెంట్రీ బాక్స్-13 ఫింగర్స్ హెచ్ - 500హెడ్ సేఫ్ -13 వ్యాక్యూమ్ ఫ్లాస్క్ 6 స్పెషల్ ప్రైసెస్ యు ఆర్కిటిక్ గోల్డ్ మెడల్స్ 69 బహుమతులుగా తమ విద్యార్థులు గెలుపొందినట్లు ఏజీఎం సురేష్ తెలిపారు. విజేతలకు సర్టిఫికెట్స్ మెడల్స్ తో పాటు ఆకర్షనీయమైన గిఫ్టులను అందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్‌పి.తిలోత్తమా, త్రినాథ బాబు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావిలో జంట హత్య

విశాలాంధ్ర - చౌడేపల్లి: మండలంలోని శెట్టిపేట పంచాయతీ ఎర్రగానిపల్లి సమీ పంలో వెంకట్ రాజు వ్యవసాయ బావిలో గురువారం జంట హత్య కలకలం రేపింది భార్యాభర్త మృతదేహాలు కనపడడంతో చుట్టుపక్కల వారు భయాందో ళనతో సమాచారాన్ని స్థానిక పోలీస్ స్టేషన్ కు తెలిపారు పోలీస్ సిబ్బంది సం ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాలను బావిలో నుంచి పైకి తీశారు విచారిం చగా చౌకారుపల్లి గ్రామం సమీపంలో గల యానాదుల పాపన్న కుమారుడు ముని 25 సంవత్సరాలు అతని భార్య బైరమ్మ 20 సంవత్సరా లుగా గుర్తించారు ఎర్రగానపల్లి సమీపంలో మామిడి తోటలకు కాపలా కాసే వారని తెలిపారు కానీ బావిలో మృతదేహాలు కనపడడంతో పలు అనుమా నాలు దారితీస్తున్నాయని గ్రామస్తులన్నారు సిఐ మధుసూదన్ రెడ్డి ఎస్సై రవికుమార్ పోలీస్ సిబ్బంది దర్యాప్తు చేపడుతున్నారు.

పంటపొలాలపై ఒంటరిఏనుగు హల్చల్

విశాలాంధ్ర - పలమనేరు : రూరల్ మండలంలోని ఏటిగడ్డ గ్రామంలో బుధవారం రాత్రి 9 గంటలనుండి తెల్లవారుజామున వరకూ ఓ ఒంటరిఏనుగు గ్రామానికి చెందిన పెరుమాళ్ అనే రైతుకు చెందిన వరి పంటతో పాటు పశుగ్రాసాన్ని తిని తొక్కి ధ్వంసం చేసింది. అలాగే పక్కనే వున్న రిటైర్డ్ టీచర్ పుష్పరాజ్ అనే రైతుకు చెందిన 5 ఎకరాల వ్యవసాభూమిలో ఏనుగులకు బయపడి మామిడితోటకు సోలార్ కంచెను వేసుకున్నాడు. అందులో ఈ ఒంటరిఏనుగు సోలార్ కంచెను తొలగించి రాతికూసాలను విరిచేసి మామిడి తోటలోనికి ప్రవేశించి మామిడి కొమ్మలను విరిచేసి నష్టపరిచింది. ఈ విధంగా అనేక సార్లు సోలార్ కంచెను ధ్వంసం చేశాయి. ఉదయం ఈ ఏనుగు శబ్దాలకు పక్కనున్న రైతులు చూసి అటవీశాఖ అధికారులు తెలపగా పక్కనే వున్న ట్రాకర్స్ ఆ ఒంటరిఏనుగును పక్కనున్న అటవీ ప్రాంతం లోకి మళ్ళించారు. ఒంటరిఏనుగు నిన్న రాత్రి మొసలిమడుగు గ్రామ సమీపంలో చెరువు క్రింద వ్యవసాయ భూమిలోనే ఇల్లు నిర్మించుకుని ఉన్న అమరావతమ్మ అనే రైతుకు చెందిన పొలములోనికి ప్రవేశించి పశుగ్రాసాన్ని తొక్కి నాశనం చేసి అక్కడున్న ఇంటి కిటికీలను ధ్వంసం చేసి ఇంటిలోని పశువుల ధానా ధాన్యం బస్తాలను బయటకు తీసి తిన్నవరకు తిని చిందరబందరగా పారేసింది.ఈ సమయంలో ఇంట్లో ఎవరూ లేకపోవడంతో ప్రాణాపాయం తప్పింది.ఈ ఏనుగు గాండ్రింపులకు అక్కడున్న పశువులు కేకలుపెట్టుకుని పరుగులుపెట్టాయి.ఈ శబ్దాలకుఇంతటితో ఆగకుండా పక్కనున్న దామోదరనాయుడు అనే రైతుకు చెందిన పశుగ్రాసాన్ని తని ధ్వంసం చేసి కుంట పక్కనే వున్న చంద్ర శేఖర్ నాయుడు అనే రైతు పొలములోనే ఇల్లు కోళ్ల ఫారాన్ని నిర్మించుకుని నివాసముంటున్నారు. అర్ధ రాత్రి సమయంలో పొలములోనికి ప్రవేశించి మామిడి కాయలను తిని తొటను ధ్వంసం చేసి పశుగ్రాసాన్ని కూడా తిని ధ్వంసం చేస్తుండగా గమనించిన చంద్ర శేఖర్ నాయుడు వారి కుటుంబ సభ్యులందరూ అటవీశాఖ ట్రాకర్స్ లకు సమాచారం అందించారు. అప్పటికే అక్కడున్న ట్రాకర్స్ ఆ ఒంటరిఏనుగును ఉదయం అడవిలోనికి మళ్ళించారు.ఈ ఒంటరిఏనుగు గత 3 రోజులుగా మొసలిమడుగు ఏటిగడ్డ ప్రాంతాల్లోనే సంచరిస్తూ పంటనష్టాలతో పాటు అటు రైతులను ఇటు పశువులను భయబ్రాంతులకు గురిచేస్తూ గత మూడు రోజులుగా ముప్పుతిప్పలు పెడుతున్నది. ఇప్పటికే మొసలిమడుగు గ్రామంలో చెరువుల క్రింద ఆయకట్టు భూములు ఏనుగుల భయంతో సారవంతమైన భూములు వందలాది ఎకరాలు గత రెండేళ్లుగా బీడుభూములుగానే వదిలేశారు. ఇంకా ఎన్నాళ్ళు ఇలా భయపడి బీడుభూములుగానే వదిలేస్తే తినడానికి తిండి గింజలకు కూడా పండించుకోలేక అష్టకష్టాలు పడుతున్నారు. ఇలాంటి గ్రామాలు అటవిసమీపాన గల గ్రామాలు చాలానే ఉన్నాయి. ఇప్పటికైనా ప్రభుత్వం చొరవచూపి ఏనుగులు పంటపొలాలపై రాకుండా తగు చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

విశ్వంలో ఉచిత పాలిటెక్నిక్ మోడల్ ఎంట్రన్స్ ,అవగాహన సదస్సు

విశాలాంధ్ర - తిరుపతి : ఆదివార ఉదయం 9 గంటలకు స్థానిక వరదరాజనగర్ లోని విశ్వం టాలెంట్ స్కూల్ నందు విద్యార్థులకు పాలిటెక్నిక్ మోడల్ ఎంట్రన్స్ టెస్ట్ మరియు అవగాహన సదస్సు నిర్వహించబడుతుందని విశ్వం విద్యా సంస్థల అధినేత మరియు కోచింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ ఎన్.విశ్వనాథరెడ్డి తెలియజేశారు.మే 10వ తేదీన రాష్ట్ర స్థాయిలో నిర్వహించే ప్రవేశ పరీక్షకు అనుగుణంగా ఈ నమూనా పరీక్ష నిర్వహించబడుతుందని తెలియజేశారు,గత ఏడాది పాలిటెక్నిక్ ఎంట్రన్స్ ఫలితాల్లో తమ విద్యార్థిని 118/120 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించిందని తెలియచేశారు. మరిని వివరాలకు 86888 88802 / 93999 76999 ఫోన్ నెంబర్లకు సంప్రదించగలరు అని తెలియచేశారు.

నేడు గాంధీజీ, అంబేడ్కర్ విగ్రహాలు ఆవిష్కరణ

విశాలాంధ్ర-తొట్టంబేడు: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో భారత జాతిపిత మహాత్మాగాంధీ, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేడ్కర్ విగ్రహాలను ఆవిష్కరించనున్నారు. వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవనాయుడు తన సొమ్ము వెచ్చించి ఈ ఇద్దరు మహనీయులు విగ్రహాలను తయారు చేయించారు. ఈ విగ్రహాలను తయారు చేయించడానికి ఈయన రూ.2.50లక్షలకు పైగా వెచ్చించారు. తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గతంలో మహాత్మా గాంధీ విగ్రహం ఉండేది. ఇది శిథిలావస్థకు చేరుకోవడంతో దాని స్థానంలో కొత్త విగ్రహం ఏర్పాటు చేయాలని అప్పట్లో పలు పత్రికల్లో కథనాలు ప్రచురితం అయ్యాయి. గాంధీజీ విగ్రహంతో పాటు అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలని పలువురు పాత్రికేయులు తమ కథనాల ద్వారా సూచనలు చేశారు. ఇందుకు స్పందించిన తొట్టంబేడు మండల టీడీపీ నేతలు గాంధీజీ, అంబేడ్కర్ విగ్రహాల ఏర్పాటుకు సన్నద్ధమయ్యారు. వారు విగ్రహాలను కూడా తెప్పించారు. ఈ విగ్రహాలు నాణ్యత సరిగా లేవని విమర్శలు రావడంతో ఆవిష్కరణ ఆపేసి... కొత్తవి తేవడానికి మళ్లీ సన్నద్ధమయ్యారు. అంతలోపే సార్వత్రిక ఎన్నికలు రావడంతో విగ్రహాల ప్రతిష్ఠ ఆగిపోయింది. దీనికి తోడు రాష్ట్రంలో అధికార మార్పిడి జరగడంతో తొట్టంబేడు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో గాంధీజీ, అంబేడ్కర్ విగ్రహాలు ప్రతిష్ఠ ప్రశ్నార్థకంగా మారింది. ఈ విషయం తెలుసుకున్న వైసీపీ మండల కన్వీనరు ఉన్నం వాసుదేవ నాయుడు ఈ ఇద్దరు మహనీయులు విగ్రహాలు ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. ఆయన సొంత నిధులు వెచ్చించి విగ్రహాలు తయారు చేయించారు. అంబేడ్కర్ 132వ జయంతిని పురస్కరించుకుని ఈ ఇద్దరి మహనీయుల విగ్రహాలను ఆవిష్కరిస్తున్నారు. ఈ విగ్రహాలను ఏర్పాటు చేస్తున్న ఉన్నం వాసుదేవనాయుడును పలువురు అభినందిస్తున్నారు.

ముక్కంటి అన్నదానానికి రూ.9లక్షలు విరాళం

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తీశ్వర ఆలయ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదాన పథకానికి తిరుపతికి చెందిన అనంత కోటిరాజు. సరస్వతి పెళ్లి రోజును పురస్కరించుకుని వారి కుమారులు రామనంద్ వర్మ, శ్రీవారానుక గురువారం రూ.9లక్షలు విరాళంగా అందజేశారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు ఈ విరాళం స్వీకరించారు. దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియచేసి దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం గురుదక్షిణామూర్తి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధికారులు పాల్గొన్నారు.

పొన్నవోలు గ్రామంలో జడ్పీటిసి

విశాలాంధ్ర-చిల్లకూరు: పొన్నవోలు గ్రామంలో జగన్ తోనే మా భవిష్యత్తు , జగన్ మా నమ్మకం కార్యక్రమంలో జడ్పీటీసీ మన్నెం శ్రీనివాసులు పాల్గొన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సమాజంలోని పేద , బడుగు, బలహీన వర్గాలకు సంక్షేమ పథ కాల నగదు నేరుగా రాజకీయ నాయకులు, మధ్య వర్తులు , దళారీలతో సంభం దం లేకుండా లబ్ధిదారులకు నేరుగా వారి బ్యాంకు ఖాతాలలోకి క్రమం తప్పకుండా అందచేసిన విషయం మరిచిపోకుండా గుర్తు పెట్టుకుంటే 2024 సాదారణ ఎన్నికల్లో తిరిగి జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి కాకుండా గ వ్యక్తి, ఏ శక్తి ఆపలేరు అని మన్నెం సగర్వంగా ప్రకటించారు. సచివాలయాల కన్వీనర్ వెదనపర్తి మనోజ్ రెడ్డి, పొన్నవోలు నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యా సామగ్రి పంపిణీ

విశాలాంధ్ర దొరవారిసత్రం: తీర ప్రాంతాలైనటువంటి గ్రామాలు వేలికాడు, కారికాడు, మీజూరు, బేరిజంగాలపల్లి, తొగరాముడి మొదలగు ప్రాథమిక పాఠశాలలో ఒకటి నుంచి 5వ తరగతి వరకు చదువుతున్న 111 మంది విద్యార్థులకు గురువారం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి ముందస్తు వేడుకల సందర్భంగా జైభీమ్ ట్రస్ట్ ఆధ్వర్యంలో విద్యా సామగ్రి అయినటువంటి నోట్ బుక్స్, పెన్నులు పరీక్ష ప్యాడులు, జామెంట్రీ బాక్స్, వాటర్ బాటిల్, పెన్సిల్ లు మొదలగునవి ఎంఈఓ మస్తానయ్య చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మస్తానయ్య మాట్లాడుతూ జైభీమ్ ట్రస్ట్ ఇలాంటి మంచి కార్యక్రమాలు ఏర్పాటు చేసినందుకు ముందుగా ఉపాధ్యాయుడు ట్రస్ట్ ఫౌండేషన్ చైర్మన్ ఎంవి శేషయ్యను అభినందించారు ఈ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఇలాంటి సహాయ సహకారం అందించడం చాలా సంతోషకరము ఈ ట్రస్ట్ సేవలు మండలం మొత్తం విస్తరింపజేయాలి వాటికి కావాల్సిన సహాయ సహకా రాన్ని అందిస్తానని ఆయన తెలియజేశారు. అనంతరం డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గురించి విద్యార్థులకు తెలియజేయ దంతో పాటు ప్రతి ఒక్కరు బాగా చదువుకొని ఉన్నత స్థాయికి వెదికి మీ గ్రామానికి మీ పాఠశాలకి మీ ఊరికి మీ తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని విద్యార్థులకు తెలియజేశారు. ఈకార్యక్రమంలో ట్రస్ట్ ప్రతినిధులు మల్లేపల్లి సిద్ధార్థ, మల్లేపల్లి గౌతమ్ గ్రామానికి చెందిన ఉపాధ్యా యులు వాటంబేటి శ్రీనివాసులు, ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సతీష్, క్రిష్ణయ్య, మోహన కృష్ణ, బాబూరావు మరియు రామ్మోహన్ రావు పాల్గొన్నారు.

అంబేడ్కర్ జయంతిని అధికారికంగా నిర్వహించాలి

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని జై భీమ్ ఆర్మీ వ్యవస్థాప కులు పులి శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆయన గురువారం శ్రీకాళహస్తి పురపాలక సంఘం కమిషనరు బాలాజీ నాయక్ ను కలసి వినతిపత్రం సమర్పించారు. అంబేడ్కర్ ను కొందరు ఒక కులానికే పరిమితం చేయడం బాధాకరమన్నారు. అంబేడ్కర్ అందరివాడు అన్నారు. అందుకే ఆయనకు సరైన గౌరవం ఇచ్చి ప్రభుత్వ లాంఛనాలతో జయంతి వేడుకలు జరపాలని కోరారు. ఈ కార్యక్రమంలో జై భీమ్ ఆర్మీ పట్టణాధ్యక్షుడు రమేష్, తొట్టంబేడు మండల యువత అధ్యక్షులు కస్తూరి, బీసీ నాయకులు మునువేలు, సాయి రాయల్ తదితరులు పాల్గొన్నారు.

నేడు రంజాన్ తోఫా పంపిణీ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు పట్టణంలోని షాదీమం జిల్లో శుక్రవారం ఉదయం మహమ్మదీయన్ వెల్ఫేర్ నెట్వర్క్ ఆధ్వర్యంలో రంజాన్ తోఫా (పండుగ సరుకులు), నిరుపేద ముస్లిం మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆ నెట్వర్క్ గౌరవాధ్యక్షులు షేక్. రియాజ్ అహ్మద్ అన్నారు. ఈ అవకాశాన్ని పేద ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సుమారు రెండు వందల మందికి పండుగ సరుకులు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.

సిపిఐ, సిపిఎం ప్రచార బేరి పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర - తిరుపతి : ఏప్రిల్ 14వ తేదీ నుండి ఏప్రిల్ 30వ తేదీ వరకు రాష్ట్రవ్యాప్తంగా సిపిఐ, సిపిఎం ఆధ్వర్యంలో నిర్వహించే ప్రచార బేరి పోస్టర్ను నేడు యశోద నగర్లోని సిపిఎం కార్యాలయంలో వామపక్ష నేతలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి వందవాసి నాగరాజు, సిపిఐ జిల్లా కార్యదర్శి పి.మురళి మాట్లాడుతూ దేశంలో బిజెపి నిరంకుశ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తున్న బిజెపిని గద్దె దించి దేశాన్ని కాపాడుకోవాలని అన్నారు. సహజ వనరులను, ప్రజా సంపదను ఆదాని అంబానీల పరం చేస్తున్నారని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మడం, ప్రైవేటీకరణ చేయడం వంటి దుర్మార్గ చర్యలకు పాల్పడడాన్ని తప్పు పట్టారు. బిజెపి ప్రమాదం నుండి దేశాన్ని కాపాడుకోవాలని పిలుపునిచ్చినారు. సిపిఎం నగర కార్యదర్శి టి.సుబ్రమణ్యం, సిపిఐ నగర కార్యదర్శిజే. విశ్వనాథ్ మాట్లాడుతూ ఏప్రిల్ 14 అంబేద్కర్ జయంతి రోజున తిరుపతిలో ప్రజా బేరి ప్రారంభమవుతుందని వారం రోజులు పాటు తిరుపతి నగరంలో పాద యాత్ర చేస్తూ కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. ఈనెల 21వ తేదీన సాయంత్రం నాలుగు గంటలకు పాత మున్సిపల్ కార్యాలయం వద్ద బహిరంగ సభ నిర్వహిస్తున్నామని, ఈ సభకు వామపక్ష జాతీయ నేతలు పాల్గొంటారని అన్నారు. వామపక్షాలు చేపడుతున్న ప్రజా బేరి యాత్రను ప్రజలు ఆదరించాలని, జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు పి బుజ్జి, ఎం జయంతి, కే వేణు, ఎం నరేంద్ర, ఆర్ మల్లికార్జున రావు, ఎండి శ్రీనివాసులు, ఏ రాధాకృష్ణ, పి మునిరాజా, తంజావూరు మురళి, వి. మోహన్‌రావు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలో రాష్ట్రం అంధకారం

విశాలాంధ్ర - గూడూరు : ఇదేం ఖర్మ మనరాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా గూడూరు 2వ పట్టణం ఎంపీ నగర్ వినాయక స్వామి దేవాలయం సెంటర్ లో గురువారం రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ శాసన సభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ పని తీరును అడిగి తెలుసుకుంటూ ప్రజల సమస్యలను విని ప్రభుత్వ పాలన తీరుపై విచారం వ్యక్తం చేశారు. ఒకే ఒక్క ఛాన్స్ వల్ల ప్రజలు ఇదేం కర్మ మాకు అని తిట్టుకుంటున్నారన్నారు. ఈ ప్రభుత్వ పాలనలో మాకు అన్నీ సమస్యలేనని అంటున్నారని తెలిపారు. టీడీపీ అధికారంలోకి రాగానే సంక్షేమం, అభివృద్ధి జరుగుతుందని భరోసా ఇచ్చారు. వైసీపీ ప్రభుత్వ మూడున్నరేళ్ల పాలనలో రాష్ట్రం అంధకారమైందన్నారు. నిరుద్యోగులకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేని అసమర్థ ప్రభుత్వం అన్నారు. రాష్ట్రంలో వైసీపీ పాలన మోసాలు, అబద్ధాలు, దౌర్జన్యాలతో సాగుతుందని ఆయన ఆరోపించారు. అడ్డు అదుపు లేకుండా పెరుగుతున్న నిత్యావసర ధరలు, ధాన్యాన్ని కొనే నాథుడు లేక రైతులు, పెంచిన విద్యుత్ ధరలు చూసి అక్వా రైతుల, ఉపాధి లేక నిరుద్యోగులు ఇదేం ఖర్మ అంటూ విలవిలలాడిపోతున్నారన్నారు. ప్రజలంతా ఏకమై ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఈ రాష్ట్ర సీఎంగా చంద్రబాబు నాయుడుని ఎన్నుకునేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీడీపీ పట్టణాధ్యక్షులు పులిమి శ్రీనివాసరావు, క్లస్టర్ ఇంచార్జ్ బిల్లు చెంచురామయ్య, యూనిట్ ఇంచార్జ్ ఆవుల వెంకటేశ్వర్లు, నాయకులు నెలబల్లి భాస్కర్ రెడ్డి, పట్టాబి రెడ్డి, మాజీ కౌన్సిలర్లు ఇశ్రాయల్ కుమార్, నరసింహానాయుడు, సురేష్ బాబు, రహీమ్, గాయం రమణయ్య, జనార్దన్ రెడ్డి, రమేష్, నరసరాజు, రత్నం, శ్రీనివాసులు, పురుషోత్తం, మురళీ నాయుడు, యువత, టీఎన్ఎస్ఎఫ్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్కిమ్స్ బి-స్కూల్లో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

విశాలాంధ్ర-శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం కాపు గున్నేరి సమీపంలో ఉన్న స్కిమ్స్ ఎంబీఏ, ఎంసీఏ కళాశాలలో గురువారం ముందస్తుగా డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి .గీతాదేవి మాట్లాడుతూ... ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. అంబేద్కర్ కొందరి మనిషి కాదని 125 కోట్ల భారతీయులకు మహనీయుడన్నారు. ఆయనను ఆదర్శంగా తీసుకుని ప్రతి విద్యార్థీ బాగా చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎంబీఏ, ఎంసీఏ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి పని కల్పించాల్సిందే

విశాలాంధ్ర -శ్రీకాళహస్తి: పని కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబానికి వంద రోజులు పని కల్పించాల్సిందేనని డ్వామా పీడీ శ్రీనివాస్ ప్రసాద్ అన్నారు. శ్రీకాళహస్తి మండలం అమ్మ పాలెం పంచాయతీలో జరుగుతున్న పంటకాలువ, వరవ కాలువ పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... కూలీలకు మార్కింగ్ ఇచ్చి రోజూ రూ.272 వేతనం తగ్గకుండా చూడాలని ఉపాధి సిబ్బందిని ఆదేశించారు. గ్రామీణ ప్రాంత రూపురేఖలు మార్చి వారి జీవన స్థితిగతులు మార్చిన ఈ పథకాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అదేవిధంగా పనులు నాణ్యత గా వుండేలా చూడాలన్నారు. రైతులు ఉపాధి పనుల్లో అందరూ భాగస్వాములు కావాలని కోరుకున్నారు. అనంతరం శ్రీకాళహస్తి లో జరిగే క్లస్టర్ స్థాయి సమావేశం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీడీ ప్రేమ్ కుమార్, చంద్రశేఖర్ రాజు, గుణశేఖర్, ఏపీఓ క్రిష్ణయ్య, ఈసీ ముని శేఖర్, టిఏ నాగరాజు, ప్రేమావతి, పావని పాల్గొన్నారు.

"మా నమ్మకం నువ్వే జగన్"

- ఇంటింటికి వైసీపీ నేతలు

విశాలాంధ్ర - సూళ్లూరుపేట: వైసీపీ ప్రభుత్వ నిర్వహిస్తున్న" మా నమ్మకం నువ్వే జగన్ "అనే కార్యక్రమం లో భాగంగా సూళ్లూరుపేట మున్సిపాలిటీ లోని 21 వార్డ్ పరిధి లో కౌన్సిలర్ పముజుల విజయలక్ష్మి అద్వర్యం లో గురువారం జరిగిన మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ దబ్బల శ్రీమంత్ రెడ్డి పాల్గొన్నారు.జెసిఎస్ కన్వీనర్లు ,గృహ సారధులు తో కలిసి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న పథకాలపై వారి స్పందనను తెలుసుకున్నారు ,వారి జగన్ పాలన పై అభిప్రాయాలను సేకరించారు, ఎక్కడైనా సమస్యలు ఉంటె తెలుసుకున్నారు, పట్టణ వైసీపీ అధ్యక్షుడు కళత్తూరు శేఖర్ రెడ్డి తో పాటు ఐతా శ్రీధర్,మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ చిన్ని సత్యనారాయణ, బండి రాజేష్,బండి సునీత,వక్ఫ్ బోర్డు డైరెక్టర్ నిషా సుల్తానా ,ఖాన్ ,గోగుల తిరుపాల్ తదితరులు పాల్గొన్నారు.

కల్లూరు జానును విధుల్లోకి తీసుకోవాలి

విశాలాంధ్ర -వెంకటగిరి: కల్లూరు జాను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పోరుమామిళ్ల సుబ్బరాయుడు వెంకటగిరి మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటగిరి మున్సిపల్ కమిషనర్ వెంకట్రామయ్య ఆఫీస్ విభాగం కార్మికుడు కల్లూరు చిన్న వెంకట రమణయ్య(జాన్) ను అధికార పార్టీ లో చేరకపోతే ఇబ్బంది పడతావుఅని చెబితే కార్మికుడు (జాన్) వినలేదని కక్ష గట్టి పెండింగ్ లో వున్న వేతనాలు ఇమ్మని నెలన్నర క్రితం యూనియన్ గా అర్జీ ఇచ్చాడని,ఈనెల వేతనం ఆప్కాస్ కు పంపకుండా నిలిపేశారు. ఈ విషయం తెలిసి యూనియన్ గా జాన్ 12వ తేదీ వెళ్లి అడిగితే ఉన్నఫలంగా ఆప్కస్ లో ఇతని పేరు డిలేట్ చేసి, నేడు మస్టర్ బుక్ లో జాన్ పేరును తొలగించారు.దీనిపై కమిషనర్ వెంకట్రామయ్యతో మాట్లాడాలని రాష్ట్ర నాయకత్వం గా వచ్చామని తెలిసి ఉన్నఫళంగా రాంకుమార్ గారి బిల్డింగ్ లో సమావేశం అని వెళ్ళిపోయారు. ఫోన్ చేస్తున్నా నో రిప్లై అండి. ఎంపీ నిధులను కూడా 2లక్షలు సెల్ఫ్ డ్రా చేసి ఆయన విచ్చలవిడిగా వాడేస్తున్నారు. అలా చేస్తే రేపు, పై అధికారులకు అడిగితే ఏం సమాధానం చెబుతామని అయా ఉద్యోగులు అడుగుతూన్నారని ఆయన సొంతంగా సి బిల్లులు రాసుకుంటున్నారు.అటెండెన్స్ బుక్స్ కూడా ఆయన రూమ్‌లో లాకేసి పెట్టుకుంటున్నారు.టిపిఓ, టిపిఎస్‌లు ఆయన కంట్రోలుకు రావడం లేదని 30మెమోలు ఇచ్చారు. అకౌంటెంట్ కిరణ్ ను స్టాఫ్ అందరి ముందు లకరాలతో తిట్టి అవమానించడం జరుగుతోంది.ఈయనపై బి.కోట లో అవినీతి ఆరోపణలు ఉన్నాయి.ఈయనపై ఉన్నత స్థాయి విచారణ చేసి తగు చర్యలు తీసుకోగలరు. ఈ కార్యక్రమంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కార్యదర్శి పోరుమిల్ల సుబ్బరాయుడు, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాధా పాల్గొన్నారు.

బ్రహ్మయ్యను పరామర్శించిన చేవూరు

విశాలాంధ్ర - గూడూరు : కాంగ్రెస్ పార్టీ ఓబీసీ విభాగం స్టేట్ కో ఆర్డినేటర్ రావూరు బ్రహ్మయ్యను డీసీసీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ ఆస్తుల పరిరక్షణ చైర్మన్ చేవూరు దేవకుమర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల బ్రహ్మయ్య తల్లి అనారోగ్యంతో చనిపోయారు. దీంతో గురువారం ఆయన గూడూరుకు చేరుకున్నారు. ఆయన వెంట గూడూరు నియోజకవర్గ ఓబీసీచైర్మన్ గుంటమడుగు సుబ్బరామరాజు, నెల్లూరు జిల్లా సేవాదళ్ ప్రెసిడెంట్ కొండ అనీల్ కుమార్, రావూరు కిషోర్, శ్రీమంతుల రాజా, దగ్గోలు సురేంద్ర బాబు, యలమరాజు తులసి రాజు, గంపల హేమచంద్ర ఇతర ముఖ్యులు పాల్గొన్నారు.

భూముల పరిశీలించిన ఆర్డీఓ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలం పాలిచర్ల గ్రామంలో గ్రామ సర్వేలు మండల సర్వేయర్ రీ సర్వేలో భాగంగా గ్రామ సరిహద్దు రాళ్లు నాటుతున్న విషయంపై ఆగర్ మిషనరీ సహాయంతో వారి పనులను గురువారం ఆర్డీఓ స్వయంగా పరిశీలించారు. ఆయన వెంట డిప్యూటీ ఇన్స్పెక్టర్ ఆఫ్ సర్వే, గూడూరు తహసీల్దార్, సిబ్బంది ఉన్నారు.

భూ పంపిణీకి దరఖాస్తుల స్వీకరణ

విశాలాంధ్ర - గూడూరు : గూడూరు మండలంలో అనేక ఏళ్లుగా భూమిని సాగు చేస్తూ అభ్యంతరంలేని భూములను సాగు చేస్తున్న వారికే పంపిణీ చేసేందుకు పేర్లు నమోదు చేసుకొని ప్రభుత్వానికి పంపించేందుకు చర్యలు తీసుకుంటున్నామని గూడూరు ఆర్డీఓ కిరణ్ కుమార్ వెల్లడించారు. గురువారం గూడూరు పట్టణంలోని మండల సమాఖ్య కార్యాలయంలో భూ పంపిణీకి పేర్లు నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని పలు గ్రామాల నుండి ప్రజలు భారీగా తరలివచ్చి అర్జీలను అందించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే వరప్రసాద్, ఎమ్మెల్సీ మేరీగ మురళి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్డీఓ కిరణ్ కుమార్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం భూ పంపిణీకి శ్రీకారం చుట్టిందన్నారు. అనేక ఏళ్లుగా భూమిని సాగు చేస్తున్న వారికే భూమి పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. మండలాల వారీగా పేర్లు నమోదుకు ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి వచ్చిన పేర్లను పరిశీలించి అభ్యంతరం లేని భూములు సాగు చేస్తున్న వారి పేర్లు ప్రభుత్వానికి పంపించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ బాల లీలారాణి, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

విశాలాంధ్ర తిరుపతి జిల్లా



పుత్తూరు పలు మున్సిపల్ వార్డుల్లో అభివృద్ధి పనులు జోరు

విశాలాంధ్ర - తిరుపతి : పుత్తూరు వారు మరియు ఎఇ పుత్తూరు వారు పల్లూరు,పాత పళ్లూరు మరియు కెకెఆర్ వురం వార్డు ను సందర్శించి ఆ వార్డు పరిధిలోని రోడ్లు, డ్రెయిన్లు, వాటర్ మరియు మొదలగు సమస్యలపై కౌన్సిలర్‌తో చర్చించడం జరిగినది పున్నమి సర్కిల్ ఐలాండ్‌లో గతంలో ఏర్పాటు చేసిన మొక్కలు ముల్లులు కలిగి ఉన్నందున వాటిని ట్రిమ్ చేసినప్పుడు వాటి ముళ్ళు లు గడ్డిలో పడిపోయి పాద చారులు సేదతీరుటకు ఐ లాండ్ లో ప్రవేశించినపుడు కాలికి గ్రుచ్చుకొను చున్నవని అని గమనించడం జరిగినది. వాటి స్థానంలో ఇతర మొక్కలను నాటుట మరియు సుందరీకరించుటలోభాగంగా వర్క్ మొదలు పెట్టడం జరిగినది మంత్రి ఆర్కే రోజా ఆదేశాల మేరకు పుత్తూరు చెరువు నీరు వెళ్ళుటకు ఏర్పాటు చేసిన కాలువలను సర్వే చేసి ఆక్రమణలు తొలగించి భవిష్యత్ తరాలవారికి ఉపయోగకరంగా వుండెలాగు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు అందులో భాగంగా సంబధిత కౌన్సిలర్స్,సర్వేయర్ టిపిఓ టిపిఎస్ మరియు వార్డ్ ప్లానర్స్ అందరూ చెరువు పరిసరాలను పరిశీలించడం జరిగింది. రాబోవు వారం నుండి సర్వే పనులు మొదలెట్టాలి అని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగినది.కావున పుత్తూరు చెరువు కాలువ పరిసరాలలో నివాసం ఏర్పాటు చేసుకున్న ఇంటి యజమానులు పట్టణ అభివృద్ధి దృష్ట్యా పురపాలక సంఘం పుత్తూరు సంవత్సరము అప్పటికప్పుడే పరిష్కరిస్తున్న పుత్తూరు పురపాలక సంఘం అధికారులు స్థానికులు వార్డు సభ్యులు హర్షిస్తూ తున్నారు.

కాపులూరులో గడపగడపకు మన ప్రభుత్వం

విశాలాంధ్ర- నాయుడుపేట: నాయుడుపేట మండల పరిధిలో కాపులూరు సచివాలపరిధిలో గురువారం సూళ్లూరుపేట శాసనసభ్యులు కిలివేటి సంజీవయ్య ఆధ్వర్యంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన స్థానిక వైసీపీ నాయకులతో కలిసి ప్రతిగడ పకు వెళ్లి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ బుక్ లెట్ లు పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హత ప్రామాణికంగా, అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజలు మరోసారి ఆశీర్వదించి సీఎంను చేయాలని కోరారు.తొలత ఆయనకు స్థానిక వైసీపీ నాయకులు శాలువాలు కప్పి,గజ పూలమాలలు వేసి ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో నాయుడుపేట ఎ ఎం సి చైర్మన్ తంబిరెడ్డి జనార్దన్ రెడ్డి, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

చేయూత అనాధ పిల్లలకు అన్నదానం

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట పట్టణంలోని చేయూత అనాధ పిల్లల ఆశ్రమంలో గురువారం యూనియన్ బ్యాంక్ మేనేజర్ దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. యూనియన్ బ్యాంక్ మేనేజర్ కందికొండ రాజశేఖర్ రెడ్డి, కృష్ణవేణి దంపతుల 8వ వివాహ వార్షికో త్సవం సందర్భంగా వారు చేయూత అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనాధాశ్రమ నిర్వాహకులు టి కృష్ణ, హేమంత్ రెడ్డి,లోహిత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 14న మహతిలో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవం

విశాలాంధ్ర - తిరుపతి : టీటీడీ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 132వ జయంతి ఉత్సవం ఏప్రిల్ 14వ తేదీ శుక్రవారం తిరుపతిమహతి ఆడిటోరియంలో జరగనుంది. ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుంది. డాక్టర్ అంబేద్కర్ కృషి గురించి వివిధ రంగాల్లో నిపుణులు ప్రసంగిస్తారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు. టీటీడీ సంక్షేమ విభాగం డెప్యూటీ ఈవో స్నేహలత ఆధ్వర్యంలో ఇందుకోసం ఏర్పాట్లు జరుగుతున్నాయి.

పూడేరులో జగనన్న మా భవిష్యత్తు

విశాలాంధ్ర - నాయుడుపేట : నాయుడుపేట మండలంలోని పూడేరు పంచాయతీలో బుధవారం ఎంపీపీ కురుగొండ ధనలక్ష్మి స్థానిక వైసిపి నాయకులతో కలిసి జగనన్న మా భవిష్యత్తు,మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ప్రతికడపకు వెళ్లి వైసిపి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను వివరిస్తూ కరపత్రాలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పూడేరు సర్పంచ్ శాంతమ్మ,కన్వీనర్ లు,గృహ సారథులు, పలువురు వైసిపి నాయకులు పాల్గొన్నారు.

ఏఐటీయూసీ నాయకుల్ని విధుల్లోకి తీసుకున్న కమిషనర్

విశాలాంధ్ర - వెంకటగిరి: మున్సిపల్ కమిషనర్ గారు మరల మూడు గంటలకు సదరు రాష్ట్ర కార్మిక నాయకులను పిలిచి నేను కల్లూరు జాన్ అనే కార్మికుడ ను నేను ఎక్కడ తొలగించలేదు అని యధావిధి గానే పనిచేపిచ్చుకుంటానని నాయకులు పిలిచి మాట్లాడి సమస్యను పరిష్కరించారని చేశారని రాష్ట్ర నాయకులు సుబ్బరాయుడు మాట్లాడారు మరల కార్మికులపై ఎలాంటి కక్ష సాధింపుచేర్లు తీసుకున్న ఊరుకోమని ఆయన హెచ్చరించారు.

భూ సారాన్ని పరీక్షించాలి

దిగుబడులు పెంచుకోవాలి: వ్యవసాయ సహాయక సంచాలకులు భాస్కరయ్య

విశాలాంధ్ర - బుచ్చినాయుడు కండ్రిగ: భూసార పరీక్షల ద్వారా భూమి మొక్కలకు కావాల్సిన పోషకాలను అందిస్తూ మొక్క పెరుగుదలకు, దిగుబడిని అందించడంలో ప్రధాన పాత్ర వహిస్తుంది. రైతులు భూసారని పరీక్షించుకొని రానున్న వ్యవసాయ పనులు దిగుబడులు పెంచుకొనుటకు భూసారం పరీక్షల ప్రాధాన్యతను తెలుసుకొనుటకు రైతులు ముందుకు రావాలని జిల్లా వనరుల కేంద్రం సహాయ వ్యవసాయ సంచాలకులు ఎన్ భాస్కరయ్య తెలిపారు. మండల కేంద్రంలోని రైతు భరోసా కేంద్రం పరిధిలో గురువారం వ్యవసాయ శాఖ అధికారి భారతీయ అధ్యక్షతన రైతులకు భూసార పరీక్షల విధానంపై అవగాహన కల్పించారు శ్రీకాళహస్తి వ్యవసాయ డివిజన్ అధికారి జన సుబ్రహ్మణ్యం రైతులతో మాట్లాడుతూ రైతులు నేల యొక్క పోషక సామర్థ్యాన్ని తెలుసుకోవడం వలన ఏ నేలలో ఏ పంట వేస్తే బాగా పెరిగి మంచి దిగుబడులు వస్తాయో తెలుసుకొని మంచి దిగుబడులు ఇచ్చే పంటను పండించడానికి అవకాశం ఏర్పడుతుంది. వేసిన పంటకు నేలలో తగు నిష్పత్తిలో పోషకాలు లేనపుడు భూసార పరీక్ష ద్వారా నేలలో ఏ పోషకాలు తగ్గినాయో ఆ పోషకాలను మాత్రమే నేలకు అందించడం వలన పంట మంచి దిగుబడిని అందించడమే కాక నేలకు అందించే పోషకాల ఖర్చును బాగా తగ్గించుకోవచ్చు, దీని ద్వారా పంటపై పెట్టే పెట్టుబడి తగ్గించుటకు కాక మంచి దిగుబడుల వలన మంచి ఆదాయం పొందవచ్చునన్నారు. జిల్లా వనరుల కేంద్రం సహాయ సంచాలకులు భాస్కరయ్య మాట్లాడుతూ రైతులు తమ పొలంలోని మట్టిని 2 సం లకు కొకసారి పరీక్ష చేయించుకుంటే మంచిది. పోషక పదార్థాల గురించేకాక, భూమిలోని చౌడు గుణాలను, సున్నం శాతాన్ని, నేల కాలుష్యాన్ని గుర్తించేందుకు మట్టి పరీక్ష చేయించుకోవాలి.భూసార పరీక్షలో అన్నింటి కన్నా ముందు తెలుసుకోవాల్సిన విషయం మట్టి నమూనాను సేకరించడం. భూసార పరీక్ష కొరకు తీయవలసిన మట్టి నమూనా సరియైనది కానిచో, దాని భౌతిక, రసాయనిక మరియు జీవ లక్షణాలు మన పొలం లక్షణాలను ప్రతిబింబించేదిగా ఉండదు. దీని వలన చేయించిన భూసార పరీక్ష, దానికి అనుగుణంగా చేసిన ఎరువుల సిఫార్సులు వ్యర్థమవుతాయి. అంతేకాక, ఒక్కొక్కసారి తప్పుడు సిఫార్సులు కూడ చేయడం జరుగుతుంది. కాబట్టి, మట్టి నమూనా సేకరణలో జాగ్రత్తలను తప్పక పాటించాలన్నారు పంట పండించడానికి నేలకు సరిపడ పోషకాలను అందించటం వలన నేల వాతావరణంలో ఏర్పడే దుష్పరిణామాలను అరికట్టడమేకాక భవిష్యత్ తరాలకు పంట పండించడానికి అనుకూలమైన మంచి నేలను అందించగలుగుతాము. నేలలోని కొంత మట్టిని సేకరించి రసాయన పద్ధతుల ద్వారా లేదా ఇతర విశ్లేషణ పద్ధతుల ద్వారా పరీక్షించటం వలన నేలలో మొక్కకు కావాలసిన పోషక పదార్థాలు ఏయే పాళ్ళలో ఉన్నాయో తెలుసుకోవచ్చు. నేలలో ఉన్న నత్రజని, భాస్వరం, పొటాషియం మొదలైన పోషక పదార్థాలను మొక్కలు సేకరించటం వలన భూసారం తగ్గుతూ ఉంటుంది, అందువలన పంటను వేసే ముందే మట్టి నమూనా పరీక్షించటం ద్వారా ఆ నేలలో తగ్గిన పోషకాలను తెలుసుకొని పంట వేసినప్పుడు తగ్గిన పోషక పదార్థాలను ఎరువుల రూపంలో అందిస్తే సరిపోతుందన్నారుఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.